epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

యాదాద్రి
భువనగిరి

20

శనివారం 12 ఆగస్టు 2017



స్వాతంత్ర్య వేడుకలకు.. సన్నాహాలు



వివరాలు 20లో...

గ్రంథాలయాల్లో మౌలిక వసతులు..


శూన్యం!

చిరిగిన చొక్కా అయిన తొడుక్కో.. కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో అన్న మహాత్ముడి వచనం పుస్తకం విలువను తెలియజేస్తుంది. ఓ వ్యక్తి ఉన్నతికి.., జీవిత విలువల పరిరక్షణకు పుస్తకం ఓ చిరునామా. గత స్మృతుల మజిలీ, వర్తమాన ఒరవడి, భవిష్యత్ ప్రణాళికను దిశా నిర్దేశం చేస్తుంది. రోజురోజుకూ పెరుగుతున్న టెక్నాలజీ ఓవైపు, మారుతున్న ఆలోచనా ధోరణులు మరోవైపు దాడి చేస్తున్నా పుస్తకం వన్నె నేటికీ తగ్గలేదు. ఇలాంటి విజ్ఞాన భాండాగారాలు ఇప్పుడు సమస్యలతో సతమతమవుతున్నాయి. గ్రంథాలయ ఉద్యమంతో బ్రిటీష్ వారిని తరిమిన ఈ ఆధునిక దేవాలయాలను ప్రస్తుత ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

యాదాద్రి-ఆంధ్రజ్యోతి

- శిథిల భవనాలు.. అరకొర వసతులు
- ఉమ్మడి జిల్లాలో 62 గ్రంథాలయాలు
- 34 లక్షల పుస్తకాలు.. 10వేల మంది పాఠకులు
- 93 పోస్టులకు 17 ఖాళీ
- నేడు జాతీయ గ్రంథాలయ దినోత్సవం

సందర్భం
SANDARBHAM





భువనగిరి జిల్లా గ్రంథాలయంలో పుస్తకాలు



పై కప్పు పెచ్చులూడిన నల్లగొండ జిల్లాకేంద్ర గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న నల్లగొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

వివరాలు 8లో...

అంటువ్యాధుల నిర్మూలనే.. లక్ష్యం

- 18నుంచి జిల్లాలో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు
- సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సులు

వర్షాలు కురుస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. దీంతో రహదారులపై నీటి నిల్వలు.. తాగునీటి పైపులైన్ల లీకేజీలు.. కలుషితనీటి సరఫరా.. ఇండ్ల మధ్యే చెత్తకుప్పలు.. చెట్లపొదలు.. దోమలవ్యాప్తి మొత్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉండటంతో జిల్లా అధికార యంత్రాంగం పారిశుధ్యవారోత్సవాలు ఈనెల 18నుంచి చేపట్టనుంది.



వివరాలు 6లో...

లక్ష్మీనృసింహులకు ఘనంగా..

సువర్ణ పుష్పార్చనలు

- నేత్రపర్వంగా ఆండాల్ అమ్మవారి ఊంజల్ సేవ
- కొండపై జేఎన్‌టీయూ బృందం పరిశీలన



20

జీఎస్టీని మోసేదెలా..

శ్రీశైలం సొరంగమార్గం పనులపై మరింత భారం

మరో 14.కి.మీ టన్నెల్ తవ్వకానికి మూడేళ్ల సమయం



7

ఇంకా.. ఆరుబయటే..

- బహిర్భూమికి బహిరంగ ప్రదేశాల్లోకే..!
- రికార్డులకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేదు
- కాగితాలకే పరిమితమైన షీ-టాయిలెట్స్

70వ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి బహిరంగ మల,మూత్ర విసర్జన రహిత పట్టణాలు(ఓడీఎఫ్)గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా లేదు. ఈ మేరకు జిల్లాలోని ఏకైక మునిసిపాలిటీగా ఉన్న జిల్లా కేంద్రం భువనగిరి రికార్డుల ప్రకారం లక్ష్యాన్ని ఏడాదిముందుగానే సాధించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఇంకా 'ఆరుబయట' సమస్య వెంటాడుతూనే ఉంది.



వివరాలు స్ప్రెడ్‌లో...





డ్రగ్స్ భూతాన్ని.. తరుముదాం

విద్యాసంస్థలలో రాచకొండ పోలీసుల అవగాహన

సక్రమార్గంలో విద్యార్థుల పయణానికి నూతన కార్యక్రమం

ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులు డ్రగ్స్ భూతం బారిన పడకుండా పోలీసులు తమవంతు సాయం అందించడానికి ముందుకు వచ్చారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఉన్నత విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలను కమిషనర్ ఎంఎం భగవత్ చొరవతో ప్రారంభించారు. డ్రగ్స్‌తో సంభవించే అనర్థాలను విద్యార్థులకు వివరించే బాధ్యతను విద్యాసంస్థల యాజమాన్యాలు తీసుకోవాలని, విద్యా బోధనకు ఎంత ప్రాముఖ్యం ఇస్తున్నారో అదే స్థాయిలో విద్యార్థులు డ్రగ్స్ భూతం బారిన పడకుండా అంతే శ్రద్ధ చూపాలని రాచకొండ పోలీస్ యంత్రాంగం కోరుతోంది. డ్రగ్స్ నిర్మూలనకు కళాశాలలలో నిర్వహించే అవగాహన సదస్సులకు అన్ని విధాలుగా పోలీస్‌శాఖకు తోడ్పాటునందించేందుకు యాజమాన్యాలు ముందుకు వస్తున్నాయి. తమ విద్యార్థులకు డ్రగ్ మరక అంటకూడదని విద్యా సంస్థలు యాజమాన్యాలు కోరుకుంటున్నాయి. ఆ పేరు వస్తే తమ విద్యా సంస్థల పేరు ప్రతిష్టలు దెబ్బతినే ప్రమాదం ఉందని యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి.

– చౌటుప్పల్ టౌన్

డ్రగ్స్ నిర్మూలనపై రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఉన్నత విద్యాసంస్థల నిర్వహకులు, ప్రిన్సిపాళ్లకు బుధవారం హైదరాబాద్‌లో రాచకొండ కమిషనర్ ఎంఎం భగవత్ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ నిర్మూలనకు విద్యాసంస్థలలో చేయాల్సిన ప్రచారం, విద్యార్థులకు కల్పించవల్సిన అవగాహన కార్యక్రమాలను ఆయన వివరించారు. డ్రగ్స్ అంటేనే విద్యార్థులు భయపడే విధంగా అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. కొంతమంది విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలుగా మారి బంగారు జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులను ఆశలను కూడా కల్లలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లకుండా యాజమాన్యాలు చూడాలని కమిషనర్ సూచించారు.

విద్యార్థుల కదలికలపై నిఘా..

ఉన్నత విద్యాసంస్థలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థుల కదలికలపై ప్రిన్సిపాళ్లు, ప్యాకల్టీ నిఘా పెట్టాలి. అనుమానం వచ్చిన విద్యార్థుల దైనందిన కార్యక్రమాలను సమీక్షించాలి. సదరు విద్యార్థులు సక్రమంగా క్లాస్‌లకు హాజరవుతున్నారా? లేదా? అన్న విషయాలను గమనించాలి. వ్యక్తిగత ప్రవర్తనపై దృష్టి పెట్టాలి.

విద్యార్థుల ప్రవర్తన, వ్యవహారశైలిపై ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే సదరు విద్యార్థుల తల్లిదండ్రులకు, పోలీసు యంత్రాంగానికి విద్యాసంస్థల నిర్వాహకులు సమాచారాన్ని అందించాలి.



యాదాద్రి భువనగిరి జిల్లాలో ..

రాజధాని శివారులోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నత విద్యాసంస్థలు కోకొల్లలుగా ఉన్నాయి. ప్రధానంగా హైదరాబాద్ శివారులోని చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి, బీబీనగర్, భువనగిరి, బొమ్మలరామారం ప్రాంతాలలో ఇంజనీరింగ్ కళాశాలలతో పాట ఇతర విద్యాసంస్థలు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఈ సంస్థల్లో వేలాది మంది విద్యను అభ్యసిస్తున్నారు. ఈ ప్రాంతాల్లోని కళాశాలలకు మూడొంతుల మంది విద్యార్థులు రాజధానిలోని అన్ని ప్రాంతాల నుంచి వస్తుంటారు. ఈ విద్యార్థుల్లో రకరకాల అభిప్రాయాలు, అభిరుచులు, భిన్నమనస్తత్వం ఉన్న విద్యార్థులు ఉంటారు. ఇందులో ముఖ్యమైన విషయమేమిటంటే ఈ విద్యార్థుల్లో నైజీరియన్లు కూడా ఉన్నారు.

నైజీరియన్లతోనే..

డ్రగ్స్ సరఫరా చేస్తూ హైదరాబాద్ నగరంలో పట్టుబడుతున్న వారిలో ఎక్కువగా నైజీరియన్లే ఉంటున్నారు. ఇక్కడి ఇంజనీరింగ్ కళాశాలల్లో నైజీరియన్ విద్యార్థులు చదువుతున్నారు. ఈ విద్యార్థులతోనే డ్రగ్స్ వ్యాపారులు తమ వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. కళాశాలలలో ఉన్న పరిచయాలతో తోటి విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు చేస్తున్నట్టు పోలీస్ యంత్రాంగం అనుమానిస్తోంది. మొదట కొద్దిగా డ్రగ్స్ ఉచితంగా ఇచ్చి అలవాటు చేసి ఆ తర్వాత బానిసలుగా మారుస్తున్నారు. ఎక్కువ శాతం ధనవంతుల పిల్లలకు డ్రగ్స్ అలవాటు చేసి బానిసలుగా మార్చి పెద్ద మొత్తాల్లో డబ్బు గుంజుతుంటారని పోలీసులు చెబుతున్నారు.

సినీ ప్రముఖులతోనే ...

డ్రగ్స్ భూతంలో హైదరాబాద్ సినీ రంగప్రముఖులప్రమేయం రెండు తెలుగు రాష్ట్రాలను ఒక్కసారిగా కుదిపేసింది. సినీ ప్రముఖుల దర్యాప్తుతో

డ్రగ్స్ అంటే ఎంత ప్రమాదకరమో మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా తెలిసింది. అంతకు ముందు హైదరాబాద్‌లోని 10 పాఠశాలల్లోని విద్యార్థులు డ్రగ్స్ వాడినట్లు ఆధారాలు బయటపడటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఈ పరిణామాల నేపథ్యంలో డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు రాచకొండ కమిషనర్ భగవత్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

డ్రగ్స్‌తో సంభవించే పర్యవసానాలను వివరించి డ్రగ్స్ రహిత వాతావరణాన్ని కల్పించేందుకు కమిషనర్ అవసరమైన చర్యలను చేపట్టారు.

యాజమాన్యాలు ఇలా చేయాలి..

- డ్రగ్స్ వాడకంతో తలెత్తే దుష్పరిమాణాలను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించాలి. డ్రగ్స్ నిర్మూలన ప్రచారానికి అవసరమైన అన్ని రకాల అవకాశాలను ఉపయోగించుకోవాలి.
- గృహాల్లోని విద్యార్థుల గదులలో తరచూ తనిఖీలు నిర్వహించాలి. అప్పుడప్పుడు పుస్తకాల బ్యాగ్‌లను కూడా తనిఖీ చేయాలి.
- చదువులో వెనకబడిన, కాలేజీకి సక్రమంగా హజరుకాని విద్యార్థులను అనుమానించాలి. ఆ విద్యార్థుల పూర్తి సమాచారాన్ని సేకరించాలి.

డ్రగ్స్‌తో పాటు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లపై..

కళాశాలల్లో డ్రగ్స్‌తో పాటు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ నిరోధానికి రాచకొండ పోలీస్‌లు చర్యలు చేపట్టారు. జిల్లాలో అన్ని రకాల కళాశాలలు 350 ఉన్నాయని గుర్తించి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రతి కళాశాలలో ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించారు. జూన్, జూలై, ఆగస్టు మాసాలలో కొత్త విద్యార్థుల ప్రవేశాలు ఉంటాయి. కొత్తగా ప్రవేశించే విద్యార్థులను ర్యాగింగ్ చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం వంటివి నిరోధించేందుకు రాచకొండ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. అన్ని కాలేజీల్లోని విద్యార్థులకు పోలీస్ శాఖ ఫోన్, సెల్ నెంబర్లను అందజేశారు.

ఫిర్యాదు చేయడానికి..

ఫోన్: డయల్ 100

కంట్రోల్ రూం: 94906 17100

వాట్సప్ నెంబర్: 94906 17111

ఈ మెయిల్‌ఐడీ: sheteam.rachakonda@gmail.com

ఫేస్‌బుక్/ట్విటర్ ఐడీ :Rachakongda Police



నిర్భయంగా ఫిర్యాదు చేయండి..

తోటి విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు ఉన్నా, ర్యాగింగ్ చేస్తున్నా పోలీసులకు నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన వారి విద్యార్థుల వివరాలు గోప్యంగా ఉంచుతాం. విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు ఉంటే ఎన్‌డీ పీఎస్ యాక్ట్ ప్రకారం శిక్ష లు కఠినంగా ఉంటాయి. డ్రగ్స్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ నిరోధానానికి కళా శాలలల్లో అవగాహన కల్పిస్తున్నాం. డ్రగ్‌కు సంబంధించి ఎలాంటి సమాచారం లభించినా పోలీసులకు తెలపాలి. టీనేజ్‌లో తమ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు కూడా నిరంతరం ఓ కన్నేసి ఉంచాలి.



– కే. స్నేహిత, ఏసీపీ, చౌటుప్పల్, షీటీమ్స్ ఇన్‌ఛార్జి, రాచకొండ కమిషనరేట్, హైదరాబాద్

గుర్తించడం సులభమే..

డ్రగ్స్‌కు బానిసైన వారిని సులభంగా గుర్తించవచ్చు. దైనందిన కార్యకలాపాల్లో మార్పులు రావడంతోపాటు క్రమశిక్షణ లోపిస్తోంది. అందులో ప్రధానంగా క్రింది అంశాలను పరిశీలిస్తే....

- బుద్ధి మందగించి మానసిక స్థితిలో మార్పు వస్తుంది.
- చిరాకు, చిరాకుగా తిరగుతూ అర్ధం పర్థం లేని మాటలు మాట్లాడతారు.
- ఎప్పుడు చూసిన నిద్ర మత్తులో ఉంటారు.
- మత్తు లేనప్పుడు శరీర నొప్పులతో బాధపడుతుంటారు.
- మత్తు దిగగానే ఆహారం కోసం వెంపర్లాడుతుంటారు.
- డ్రగ్స్ కోసం ఎంతకైనా తెగించే తత్వం ఉంటారు. డ్రగ్స్ కోసం చేతిలో డబ్బు లేకపోతే దొంగతనాలకు సైతం సిద్ధపడతారు.
- విద్యార్థుల గదుల్లో డ్రగ్స్ అంటిన టాబ్లెట్స్, సిగరెట్స్‌తో పాటు సిరంజిలు ఉంటాయి.
- ముఖ కవలికలను బట్టి డ్రగ్ బానిసలను గుర్తించవచ్చు.



ఫ్రెండ్స్ యూత్.. స్నేహహస్తం

అమ్మనబోలు (నార్కట్‌పల్లి): ఓ వైపు చదువును కొనసాగిస్తూనే తమ వం తు బాధ్యతగా సామాజిక సేవలో నిమగ్నమవుతున్నారు. గ్రామస్తుల సంక్షేమం.. ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్నారు న ల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం లోని అమ్మనబోలు గ్రామానికి చెం దిన 'ఫ్రెండ్స్' యూత్ సభ్యులు. గ్రామానికి చెందిన బొడిగె భరత్‌గౌడ్ అధ్యక్షుడిగా 2012 సంవత్సరంలో ఏర్పాటైన ఈ యూత్ సభ్యుల సంఖ్య 40కి చేరింది. కేవలం పేరు కోసమో కాకుండా యూత్ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. సొంత డబ్బులు వెచ్చించి జడ్పీహెచ్ఎస్‌కు వెల్ల వేయించారు. ఓటు అనే ఆయుధంపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. సమాజాన్ని మూఢ నమ్మకాల నుంచి మేల్కొలిపే నినాదాలను గోడలపై రాయించారు. పర్యావరణ పరిరక్షణ కోసం శ్రమదానం చేశారు. హరితహారం కోసం మొక్కలు నాటారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రయత్నించి గ్రామాభివృద్ధికి ఇసుక వనరులను వాడుకోవాలని సూచించిన సంఘం ఫ్రెండ్స్ యూత్. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు చేయూతనిచ్చారు.


మొక్క నాటుతున్న యూత్ సభ్యులు

లింగయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం

అడ్డగూడూరు: మండలంలోని గట్టుసింగారం గ్రామంలో దళిత నాయకుడు ఈదుల పరశురాములు తండ్రి లింగయ్య (70) శుక్రవారం మృతి చెందడంతో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్ ఆయన భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లింగయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

భువనగిరి క్రైం: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వద్ద శు క్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తుక్కాపురం గ్రామానికి చెందిన శ్రీశైలం భువనగిరి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బంధువును చూడడానికి వచ్చాడు. అనంతరం రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని లారీ ఢీకొంది. శ్రీశైలంకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఆత్మకూరు(ఎం): ద్విచక్ర వాహనంపై వ్యవసాయ బావి వద్దకు వెళుతుండగా ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూరు(ఎం) గ్రామానికి ఏనుగు వంశీరెడ్డి తన సోదరుడు అరుణ్, తల్లి మాధవి బైక్‌పై సిద్ధాపురంలో ఉన్న వ్యవసాయ బావి వద్దకు వెళుతుండగా వెనుక నుంచి ట్రాక్టర్ వారిని ఢీకొట్టింది. దీంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. అరుణ్ పరిస్థితి విషమంగా ఉండటంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

బీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

మోత్కూరు: దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేరులతో మాట్లాడుతూ బీసీ సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఓబీసీ చైర్మన్ నాన్‌బావు పటోలేను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

పిల్లలకు తల్లిపాలను మించిన ఔషధం లేదు


మాట్లాడుతున్న స్త్రీ శిశు సంక్షేమశాఖ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ వరలక్ష్మీ

● **స్త్రీ శిశు సంక్షేమశాఖ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ వరలక్ష్మీ**

మోత్కూరు: పసిబిడ్డలకు తల్లిపాలను మించిన ఔషధం మరోటి లేదని స్త్రీ శిశు సంక్షేమశాఖ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతల వరలక్ష్మీ, ఎంపీపీ ఓర్సు లక్ష్మీ అన్నారు. శుక్రవారం మోత్కూరు ఐసీడీఎస్ కార్యాలయంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రు పాలు పట్టాలని, తల్లిపాలల్లో అన్ని రకాల పోషకాలతో పాటు వ్యాధి నిరోధక ఔషధాలు ఉంటాయన్నారు. అందం తగ్గుతుందనో, ఆధునికత పేరుతోనో, ఉద్యోగాల పని ఒత్తిడితోనే పిల్లలకు తల్లులు పాలు ఇవ్వకపోవడం మంచిది కాదన్నారు. బిడ్డలకు తల్లిపాలు పట్టినప్పుడే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భిణిలు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం, ఐరన్ మాత్రలను తీసుకోవాలన్నారు. సమావేశంలో సీడీపీవో ఝాన్సీలక్ష్మీ, సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సూపర్‌వైజర్లు కందుకూరి మంగమ్మ, సావిత్రి, పద్మ, అండాలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ లో వ్యవసాయ కార్యాలయం ఏర్పాటు

● **ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం**


ఏడీఏ కార్యాలయ భవనం

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ డివిజన్ వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ కమిషనర్ జగన్‌మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. డివిజన్ పరిధిలో చౌటుప్పల్, సంస్థాన్ నారాయణ పురం, రామన్నపేట మండలాలను ప్రభుత్వం చేర్చింది. ఇప్పటి వరకు చౌటుప్పల్, సంస్థాన్ నారాయణ పురం మండలాలు ఉమ్మడి జిల్లాలోని మునుగోడు డివిజన్‌లో ఉండగా, రామన్న పేట మండలం భువనగిరి డివిజన్ లో కొనసాగింది. మునుగోడు డివిజన్ కేంద్రం జిల్లాల విభజనలో నల్లగొండ జిల్లాలోకి వెళ్లగా, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణ పురం మండలాలు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోకి కేటాయించారు. దీంతో చౌటుప్పల్ కేంద్రంగా వ్యవసాయ శాఖ డివిజన్ కార్యాలయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటికే చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉండడంతో వ్యవసాయ శాఖ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కాగా, ప్రస్తుతానికి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలోనే ఏడి కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు.

ఏడిఏ గా మహిత

చౌటుప్పల్ డివిజన్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా మహిత ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారం రోజులలో మహిత బాధ్యతలు తీసుకుంటారని అధికారవర్గాలు తెలిపాయి.

విద్యార్థులకు ఆటల పోటీలు


కబడ్డీ ఆడుతున్న విద్యార్థినీలు

అడ్డగూడూరు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. శని, ఆది, సోమవారాలు సెలవు దినాలు కావడంతో విద్యార్థులు క్రీడాపోటీలు నిర్వహించారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయనున్నారు.


వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

పాస్టర్స్ మండల కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు: మండల పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. తుంగతుర్తి పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో మండల గౌరవాధ్యక్షుడిగా జి.దేవా, అధ్యక్షుడిగా దడిద ప్రభుదాస్, ఉపాధ్యక్షుడిగా కె.డానియల్, ప్రధానకార్యదర్శిగా కె.బాబు, సహాయ కార్యదర్శిగా కె.కొర్నేలి, కోశాధికారిగా సామేల్, కార్యవర్గ సభ్యులుగా కె.అబ్రహాం, ఎస్.రమేష్, బి.ఆశీర్వాదం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కె.సైమాన్, బి.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వైన్‌షాపులను తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్

మోత్కూరు: మండల కేంద్రంలోని వైన్‌షాపులను శుక్రవారం ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ జిల్లా అధికారి ఆర్.మీనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపుల్లోని స్టాక్ రిజిస్టర్లు, ఇతర రికార్డులు పరిశీలించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 23మందికి జరిమానా

భువనగిరి క్రైం: డ్రంకెన్ డ్రైవ్‌లో 23 మందికి భువనగిరి కోర్టు జరిమానా, శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు. యాదా ద్రి భువనగిరి జిల్లా ట్రాఫిక్ ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. వారం రో జులుగా నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 23మందిని శుక్రవారం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఆరుగురికి 24గంటల జైలుశిక్ష, రూ.రెండువేల రూపాయల జరిమా న, మిగితా 17మందికి రూ.రెండువేల చొప్పు న జరిమానా విధించినట్లు తెలిపారు.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

మోత్కూరు: విద్యార్థులు పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి వ్యాధులు దరిచేరవని మండల ఆయూష్ డాక్టర్ జ్యోతి అన్నారు. మోత్కూరు సెయింట్ ఆన్స్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. ఏదైనా తినే ముందు విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.మరియన్న, వైస్ ప్రిన్సిపాల్ విజయ, ఏఎన్ఎంలు రాములమ్మ, సైదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తయారీని ప్రోత్సహించొద్దు

బొమ్మలరామారం : గుడుంబా తయారీని ఎవరూ ప్రోత్సహించవద్దని ఎంపీపీ తిరుపతిరెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో గుడుంబా కేసుల బాధితులకు పునరావాస సాయం కింద మంజూరైన నిధులతో ఏర్పాటు చేసిన దుకాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నూటికి నూరుశాతం గుడుంబా తయారీ నిర్మూలించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుడుంబాకు బానిసై ప్రాణాలు కోల్పోయిన వారు, కేసుల పాలైన వారు ఎందరో ఉన్నారని వారందరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గుడుంబా పూర్తిగా నిర్మూలనకు చర్యలు తీసుకుందన్నారు.

సమాజ సేవలో యువత..


ఆర్థిక సాయం చేస్తున్న యూత్ సభ్యులు

రాజాపేట: సమాజసేవలో యువకులు ముందుంటున్నారు. ఒక్కొక్కరు ఒక్కో పద్ధతిలో సేవా మార్గాన్ని ఎంచుకుని సమాజానికి సేవ చేస్తున్నారు. కొంతమంది కళ్ల ముందు జరిగిన సంఘటనలతో ప్రభావితులై, మరికొందరు సేవ చేయాలనే తపనతో వివిధ పద్ధతులలో సేవలను అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు భువనగిరి-యాదాద్రి జిల్లా రాజాపేట మండలానికి చెందిన యువకులు రాజాపేటకు చెందిన నేస్తం ఫ్రెండ్స్ అసోసియేషన్, నెమిల గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వర్‌రెడ్డి, జాల గ్రామానికి చెందిన ఠాకూర్ ప్రమోద్‌సింగ్ వివిధ సేవలు చేస్తున్నారు. రాజాపేటకు చెందిన నేస్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ 2005లో ఏర్పడింది. రాజాపేట ఉన్నత పాఠశాలలో 1993-94 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు తమ స్నేహానికి చిహ్నంగా ఏర్పాటు చేసుకున్నారు. తలా కొంత సొమ్మును ప్రోగు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక, మిత్రులను, ఆసరా, విద్యా, సామాజిక సేవలను నిర్వహిస్తున్నారు. మండలకేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయంలో కల్యాణం నిర్వహిస్తున్నారు. తమ తోటి మిత్రుల్లో మృతిచెందగా వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నారు. ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నిలుస్తున్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుక

తుర్కపల్లి : మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్‌లో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. కృష్ణుడి పాటలపై కోలాట నృత్యాలు నిర్వహించారు. తదనంతరం విద్యార్థులు ఉట్లు కొటారు. కార్యక్రమంలో పడాల విద్యాసంస్థల చైర్మన్ పడాల శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ జె.శ్రీనివాస్, హెచ్‌ఎం నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యక్తిగత ఆరోపణలపై విచారణకు సిద్ధం

తుర్కపల్లి : ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూరాబాయి తనపై చేసిన వ్యక్తిగత ఆరోపణలపై విచారణకు సిద్ధమని ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై నిరాధారమైన ఆరోపణలు చేసిన వ్యక్తులపై పరువు నష్టం దావా వేయనున్నట్లు తెలిపారు.

అసత్య ఆరోపణలు మానాలి

ఆలేరు : ఆలేరు ఇన్‌చార్జి సర్పంచ్ దాసి సంతోష్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలు మానాలని టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మొరిగాది వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీకాంతాచారి కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి, రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేని పార్టీల నాయకులు సంతోష్‌పై నిందలు వేస్తున్నారన్నారు. ఆరోపణలు మాని ఆలేరు అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో నాయకులు మధు, విష్ణుమూర్తి, ప్రభాకర్, నాగరాజు, బాలకిషన్, బాలరాజు, నీలయ్య, కల్యాణ్ పాల్గొన్నారు.

కళాశాలల తరగతులు బహిష్కరణ

ఆలేరు : ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ఆమోదించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని ఆరోపిస్తూ ఎంఎస్‌ఎఫ్ విద్యార్థులు శుక్రవారం పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల తరగతులు బహిష్కరించారు. వర్గీకరణ బిల్లును ప్రస్తుత వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టి ఆమోదించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా కో ఇన్‌చార్జి బైరపాక విఘ్నేష్, ఎమ్మార్పీస్ మండల ఇన్‌చార్జి తాటికాయల నరేందర్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు నెల్లుట్ల మహేష్, కందుల పరుశరాములు, రమేష్, వంశీ, సూర్యకిరణ్, సత్యనారాయణ, మాతయ్య పాల్గొన్నారు.

ఉత్తమ రైతు ఖాతాదారులకు సన్మానం

ఆలేరు : జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఆలేరు ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఆర్‌వీఎస్.ప్రసాద్‌రావు బ్యాంకులో సీనియర్ ఖాతాదారులుగా ఉన్న 10మంది ఉత్తమ రైతులను శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలందించేందుకు త్వరలో రెండు చోట్ల వినియోగదారుల సేవా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా బ్యాంకు పరిధిలోని అన్ని గ్రామాల్లో బిజినెస్ పాయింట్ ఏర్పాటు చేయనున్నామని వీటి ఏర్పాటుతో ఖాతాదారులకు బ్యాంకుకు రావల్సిన అవసరం ఉండదని అక్కడి నుంచే లావాదేవీలు చేసుకునే అవకాశం ఉందన్నారు. సన్మాన పొందిన వారిలో దూసరి సత్తయ్య (గుండ్లగూడెం), బచ్చు రాములు (బొందుగుల), వి.వెంకట్‌రెడ్డి (దూదివెంకటాపురం), సీహెచ్.పాపయ్య (కొలనుపాక), చింతపండు కృష్ణస్వామి (రఘునాథ్‌పూర్), బి.సోములు (పారుపల్లి), అంజయ్య (సోమారం), ఎస్.బాల్‌రెడ్డి (గోధుమకుంట), కె.ఉప్పలయ్య (కొల్లూరు), కొమురయ్య (టంగుటూరు) ఉన్నారు.

వృథాగా సహకార సంఘం భవనాలు

- బ్యాంకుల విలీనంతో నిరుపయోగం
- పట్టించుకోని అధికారులు
- శిథిలావస్థకు చేరిన వైనం


వృథాగా ఉన్న సింగిల్ విండో భవనం

రైతులకు సేవలందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చే సిన సహకార సంఘం భవనాలు ఏళ్ల తరబడి వృథాగా ఉన్న పట్టించుకునే వారు కరువయ్యారు. పట్టించుకోవాల్సిన అధికారులు మిన్నకుండి పోతున్నారు.

- బొమ్మలరామారం

1987సంవత్సరానికి ముందు మండల కేంద్రంతో పాటు, నాగినేనిపల్లి, మేడిపల్లి, చీకటిమామిడి, జలాల్‌పూర్ గ్రామాల్లో హంజుమన్ బ్యాంక్ సొసైటీ పేరిట సొసైటీలు ఏర్పాటు చేసి రైతులకు సేవలందించేవారు. వీటిలో బొమ్మలరామారం, మేడిపల్లి, నాగినేనిపల్లి గ్రామాల్లో గల సొసైటీల్లో రైతుల లావాదేవీలు, నాబార్డు నిధులతో విత్తనాలు నిల్వ చేసేందుకు పెద్ద పెద్ద గోదాములు, సొసైటీ నిర్వహణకు భవనాలను లక్షల రూపాయలు వెక్షించి నిర్మించారు. అదే సమయంలో అంజుమన్ బ్యాంక్ సొసైటీ భువనగిరి డివిజన్‌లోని అప్పటి ఎల్‌ఎన్‌బీ బ్యాంకులు విలీనం చేశారు. ఈ రెండు బ్యాంకుల విలీనంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంగా పేరు మార్చడంతో పాటు మండలంలో ఉన్న 5 సొసైటీలను తొలగించి మండల కేంద్రంలో ఒకే సొసైటీగా మార్చారు. దీంతో మేడిపల్లి, నాగినేనిపల్లి గ్రామాల్లో గల సొసైటీ భవనాలు 30ఏళ్లుగా వృథాగా మిగిలాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ భవనాల్లో కొన్ని రోజుల వరకు బీఎస్ఎన్‌ఎల్‌తో పాటు స్థానిక రేషన్ డీలర్లు కొంత మేరకు ఉపయోగించుకున్నారు. పూర్తి స్థాయిలో వినియోగించుకోకపోవడంతో ఆ భవనాలు, గోదాములు శిథిలావస్థకు చేరాయని స్థానికులు పేర్కొంటున్నారు. వృథాగా ఉన్న సొసైటీ భవనాలను భవనాలను గ్రామ అవసరాలకు ఉపయోగపడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం



సహకార సంఘానికి సంబంధించిన మేడిపల్లి, నాగినేనిపల్లి గ్రామాల్లో గల భవనాలు శిథిలావస్థకు చేరాయి. భవనాలను మరమ్మతులు చేయించి రైతులకు అవసరం వచ్చే విధంగా ఉపయోగిస్తాం. రైతులకు కావాల్సిన విత్తనాలను వృథాగా ఉన్న భవనాల్లోనే అందుబాటులో ఉం చే విధంగా చర్యలు తీసుకుంటాం.

- మోకు మధుసూదన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్

కార్మికుల హక్కులను కాలరాస్తున్న యాజమాన్యం : తుమ్మల

యాదాద్రి రూరల్ : మండలంలోని పెద్దకందుకూర్ ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీ యాజమాన్యం కార్మికుల హక్కులను కాలరాస్తోందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తంచేవారు. శుక్రవారం ఆయన కార్మికులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో 25రోజులుగా రిలే దీక్షలు చేసినా యాజమాన్యం పట్టించుకోకుండా మొండివైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. దానికి తోడు కంపెనీలో గుర్తింపు పొందిన సంఘం బీఎంఎస్ సైతం యాజమాన్యానికే వత్తాసు పలుకుతూ కార్మికుల ప్రాథకమిక హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి జేసీఎల్ వద్దకు తీసుకెళ్లాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రామకృష్ణకు అందించారు. అంతకుముందు పట్టణ పురవీధుల గుండా బైక్ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, నాయకులు సీస శ్రీనివాస్, గుండ్లపల్లి సత్యనారాయణ, పానుగంటి నర్సింగ్‌రావ్, మాతయ్య, సత్యనారాయణ, మల్లయ్య, గణేష్, కార్మికులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న తుమ్మల వీరారెడ్డి

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

తుర్కపల్లి : విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కల్లూరి రాంచంద్రారెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, షూలు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జె.వెంకటనర్సమ్మ, ఉ పాధ్యాయులు డి.ప్రేమలత, టీపీఎస్ సభ్యులు ఎం.వెంకటస్వామి, యాదగిరి, బాలనర్సయ్య పాల్గొన్నారు.


విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న రామచంద్రారెడ్డి

పాఠశాలకు ఎన్‌ఆర్‌ఐ చేయూత

రాజాపేట : గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమవంతు కృషి చేసామని ఎన్‌ఆర్‌ఐ గౌళికార్ సత్యనారాయణ, ఆదిత్య అన్నారు. మండలంలోని కాల్వపల్లిలో పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వారు నోటుబుక్స్, బెంచీలు అందించారు. పాఠశాలలో విద్యార్థులకు బోధనలో వినియోగపడే బొమ్మలు, పేయింటింగ్స్ వేయించారు. పాఠశాలకు రంగులను వేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. వారిని గ్రామస్థులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ28, సొరకాయ30, టమాట40, చిక్కుడు46, క్యాప్సికం46, మిర్చి(సన్న)48, మిర్చి(దొడ్డు)35, క్యారెట్48, క్యాబేజీ24, బెండ24, దొండ30, పొట్లకాయ30, చామగడ్డ30, బీర36, కాకర36, ఆలుగడ్డ16, వంకాయ24, బీట్‌రూట్25, గోకర30, బీన్స్40, ఉల్లిగడ్డలు తెల్లవి-18, ఎర్రవి-18.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - నక్షత్రం

పర్యావరణాన్ని పరిరక్షించాలి

భువనగిరి రూరల్ : ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి బాలాజీ విద్యార్థులకు సూచించారు. భువనగిరి శివారులో గల బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ స్కూల్‌లో శుక్రవారం 'మట్టి గణపతే చెట్టు గణపతి' అంటూ వినూత్న పద్ధతిన అవగాహన కల్పించారు. పూల కుండిలో విగ్రహ నిమజ్జనం అనంతరం మొలకెత్తిన మొక్కను దేవుడి చెట్టుగా భావిస్తూ భావి తరాలకు మనుగడ ప్రసాదించాలని విద్యార్థులకు సూచించారు. పర్యావరణాన్ని కాపాడితేనే భావితరాలకు భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, జాని, హరికృష్ణ తదితరులు ఉన్నారు.



మదర్‌థెరిస్సా స్ఫూర్తితో..

వలిగొండ: మదర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నారు యాదాద్రి- భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన స్నేహయూత్ సభ్యులు. గ్రా మంలోని యువకులతో 2004లో ఎండి సలీం స్నేహ యూత్‌ను స్థాపించారు. గ్రామ సమీపంలో డెల్టా ప్యాసెం జర్ ఘోర రైలు ప్రమాదానికి గురైన సమయంలో యూత్ సభ్యులు 18మందిని రక్షించారు. దానిని గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన లయన్స్ క్లబ్ వారు ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. చదువును ప్రోత్సహించేందుకు 7, 10వ తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామాల్లో శ్రమదానం కార్య క్రమాలు చేపట్టి కంప చెట్ల తొలగింపు, మురుగు కాల్వలు, రోడ్డను శుభ్రం చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, క్యారమ్స్, క్రికె ట్ పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించారు. స్నేహయూత్ సభ్యులు చదువుకుంటూనే సామాజిక సేవలో పాల్గొంటున్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్, హోంగార్డు, ఎన్ఏవో, హాస్టల్ వార్డెన్, ఏపీవో వంటి ప్రభుత్వ ఉద్యోగాలను స్నేహ యూత్ సభ్యులు సాధించారు.


చలివేంద్రం ఏర్పాటు చేసిన సభ్యులు(ఫైల్)

నిరుపయోగంగా బస్‌షెల్టర్లు



మధిర గూడూరు వద్ద నిరుపయోగంగా ఉన్న బస్‌షెల్టర్

- చౌరస్తాలకు దూరంగా నిర్మాణం
- వినియోగించని ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

(భువనగిరి రూరల్)

హైదరాబాద్ -భూపాలపల్లి 163 జాతీయ రహదారిపై ప్రయాణికులకు సౌకర్యంగా నిర్మించాల్సిన బస్‌షెల్టర్లను ప్రధాన చౌరస్తాలకు ఆమడదూరంలో ఏర్పాటు చేశారు. ప్రయాణికులెవరూ అక్కడికి వెళ్లక అవి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. 2013 సంవత్సరంలో హైదరాబాద్- భూపాలపల్లి రహదారి విస్తరణ పనులు చేపట్టారు. కాగా మండలంలోని పగిడిపల్లి మధిర గూడూరు, అనంతారం గ్రామాల వద్ద నేషనల్ హైవే అథారిటీ సంస్థ నూతన బస్‌షెల్టర్లను ఏర్పాటు చేసింది. ప్రధాన చౌరస్తాలకు దూరంగా బస్‌షెల్టర్లను నిర్మించడంతో అవి నిరుపయోగంగా మారాయి. అదేవిధంగా అనంతారం, పగిడిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్లు సైతం నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. కాగా పగిడిపల్లి, అనంతారం గ్రామాల మధ్య కలెక్టర్ కార్యాలయం ఉండడం అక్కడ బస్‌షెల్టర్ లేకపోవడంతో అక్కడ పని చేస్తున్న ఉద్యోగులు, సందర్శకులు అవస్థలు పడుతున్నారు.

అనుకూలమైన చోట నిర్మించాలి



భువనగిరి మండలంలోని అనంతారం, పగిడిపల్లి, మధిర గూడూరు గ్రామాల్లోని ప్రధాన చౌరస్తాలకు దూరంగా బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులెవరూ అక్కడికి వెళ్లడం లేదు. దీంతో బస్‌షెల్టర్లు నిరుపయోగంగా మారాయి. నేషనల్ హైవే అధికారులు ప్రయాణికులకు అనుకూలమైన చోట బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలి. **- పడిగం ఆంజనేయులు, పగిడిపల్లి**

పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్టు నిర్మించాలి

భువనగిరి రూరల్ : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా మండలంలోని బస్వాపురం వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్‌ను పాత డిజైన్ ప్రకారమే నిర్మించేలా చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు శుక్రవారం రాష్ట్ర ఐటీ, మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు ఫ్యాక్స్ ద్వారా పంపిన వినతిపత్రంలో కోరారు. మొదట నిర్ణయించినట్లుగా 0.8టీఎంసీ ప్రకారంగానే ప్రాజెక్టు నిర్మించాలని రీడిజైన్ ప్రకారం 11.39టీఎంసీలు నిర్మిస్తే ఐదు గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తంచేశారు. ఒకవేళ ప్రాజెక్టు సామర్థ్యం పెంచాలనుకుంటే ముందుగా నిర్వాసితులకు పునరావాసం కల్పించాకే సర్వే, ప్రాజెక్టు పనులు ప్రారంభించాలన్నారు. ముంపునకు గురవుతున్న భూములకు ఎకరాకు రూ.30లక్షలు, ఇళ్లు కోల్పోతున్న బాధితులకు రూ. 20లక్షలు పరిహారంతో పాటు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. వినతిపత్రం పంపిన వారిలో పరమేశ్, బాలకృష్ణ, శ్రీనివాస్, జగదీష్, నర్సింహ, సుధాకర్ ఉన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలి

భువనగిరి రూరల్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో నెల కొన్న మంచినీటి సమస్య పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్థులు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మాట్లాడుతూ గ్రామంలో 10రోజులుగా మంచినీటి నెలకొన్న స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామస్థుల ఇబ్బందులను తొలగించాలని పేర్కొంటూ ఎంపీపీ, ఇన్‌చార్జి ఎంపీడీవోకు వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో గ్రామస్థులు కొండమడుగు రవి, కొండ అశోక్, ఆంజనేయులు, మల్లయ్య, పెంటయ్య, అయిలయ్య పాల్గొన్నారు.

యువజన సంఘాల మండల అధ్యక్షుడిగా మధు

భువనగిరి రూరల్ : మండలంలోని వడపర్తి గ్రామానికి చెందిన సేవర్తి మధును యువజన సంఘాల మండల అధ్యక్షుడిగా నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల సుదర్శన్‌రెడ్డి శుక్రవారం నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి నిరుద్యోగుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా యువజన సంఘాల సమితి ద్వారా ప్రజలకు తన వంతుగా సేవలందిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన యువ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతల సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

17మంది రైతులకు సన్మానం

భువనగిరి టౌన్ : రైతుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్‌బీఐలో శుక్రవారం ఎంపిక చేసిన 17మంది రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సత్యనారాయుడు మాట్లాడుతూ పంట రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాయిదాలను క్రమ పద్ధతిలో చెల్లించిన వారికి రుణాలను రీ షెడ్యూల్ చేస్తామన్నారు. ఫసల్ బీమా యోజనలో రైతులందరు చేరాలని సూచించారు.

ఘనంగా వీడ్కోలు వేడుకలు

భువనగిరి టౌన్ : పట్టణ శివారులోని స్టాన్‌ఫోర్డ్ బీఈడీ కళాశాలలో వీడ్కోలు వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. భవిష్యత్తులో ఉత్తమ ఉపాధ్యాయులుగా రాణించాలని కళాశాల చైర్మన్ దేవరం లింగారెడ్డి సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాధారాణి, లెక్చరర్లు శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, రాజు, లింగన్న, రవి, రమేష్, నాగరాజు, సత్యనారాయణ, సుదర్శన్ పాల్గొన్నారు.

ఆలయ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తాం

భువనగిరి టౌన్ : పట్టణ పరిధిలోని హనుమాన్‌వాడలో గల శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయానికి మార్కెట్ యార్డులో ఉన్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన తెలిపారు. శుక్రవారం ఆలయాన్ని, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించనున్న స్థలాన్ని ఆమె పరిశీలించారు. ఆలయానికి ఆదాయాన్ని పెంచుతూ పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ప్రస్తుత కట్టడాలను తొలగించి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా ధర్మశాల పునర్నిర్మాణంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. పట్టణ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వివాదం కోర్టు పరిధిలో ఉన్నందున అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నట్టు తెలిపారు. అర్హత గల దేవాలయాలన్నింటిని ధూపదీప నైవేద్యం పథకంలో చేర్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఆమె వెంట ధర్మశాల ఈవో నరేందర్‌రెడ్డి, నిత్యానందం తదితరులు ఉన్నారు.


శిథిల భవనాన్ని పరిశీలిస్తున్న ఎండోమెంట్ ఏసీ సులోచన


అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాద నివారణపై అవగాహన

భువనగిరి టౌన్ : స్థానిక దీప్తి హైస్కూల్‌లో శుక్రవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్నిమాపక శాఖ అధికారి రాఘవరెడ్డి నేతృత్వంలో సిబ్బంది అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలు ఏర్పడకుండా పాటించాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రదర్శనలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు అనుమానాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేషగిరిరావు, డైరెక్టర్ రంగారావు, అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

భువనగిరి రూరల్ : నులి పురుగుల నివారణకు ప్రభుత్వం అందిస్తున్న ఆల్బెండజోల్ మాత్రలను వినియోగించుకోవాలని సర్పంచ్ పోరం అంజయ్య గౌడ్, మండల అధ్యక్షుడు గోద శ్రీనివాస్‌గౌడ్, మండల వైద్యాధికారి డాక్టర్ పద్మ, వైస్ ఎంపిపి మోడెపు శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మండలంలోని బొల్లేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసు ఉన్న బాలబాలికలు ఈ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంచంద్రారెడ్డి, వైద్య సిబ్బంది లింగానాయక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 12-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ
ఇండేన్ ఆగస్టు5 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 20, సొరకాయ14, టమాట40, చిక్కుడు36, క్యాప్సికం42, గోకరకాయ24, మిర్చి (లావు)38, మిర్చి (సన్న)34, క్యారెట్50, క్యాబేజీ14, బీన్సీ36, బెండకాయ20, దొండకాయ22, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ20, బీరకాయ26, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ14, కీర16, ఉల్లిపోరక14, వంకాయ22.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి
ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి- దర్శకుడు
కేజేఆర్- గౌతమనంద



పర్యావరణ పరిరక్షకుడు నరేందర్

(ఆంధ్రజ్యోతి, సూర్యాపేట)

పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లా కేంద్రానికి చెందిన ముప్పారపు నరేందర్ విశేష కృషి చేస్తున్నారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ మరోవైపు పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం ర్యాలీలు నిర్వహిస్తూ ప్రచారం చేశారు. 1996నుంచి అనేక కార్యక్రమాలు చేపట్టారు. గ్రీన్‌క్లబ్-గ్రీన్‌ర్యాలీ పేరిట సూర్యాపేటలో 20వేలమంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. నాలుగేళ్లుగా గ్రీన్‌క్లబ్ సహకారంతో 15వేలకు పైగా ట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.



జల దినోత్సవం సందర్భంగా ర్యాలీ(ఫైల్)

ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై అవగాహన సదస్సులు...

ప్లాస్టిక్ కవర్లతో నష్టాలపై నిత్యం సదస్సులను ఏర్పాటుచేసి వినియోగిస్తున్నారు. కాగితపు సంచుల తయారీపై విద్యార్థులకు వేసవిలో ఉచిత తరగతులు నిర్వహించారు. దీపావళి పండుగను మట్టి ప్రమిదల వెలుగులో జరుపుకోవాలని బాణాసంచాను కాల్చవద్దని లక్ష కరపత్రాలను ముద్రించి ఇంటింటికి పంపిణీ చేశారు.

ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలకు కార్యాచరణ

- ● జిల్లాలో 18నుంచి నిర్వహణ
- ● అంటువ్యాధుల నిర్మూలన.. పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరా వ్యవస్థ దెబ్బతింటున్నాయి.. రహదారులపై నీటి నిల్వలు, తాగునీటి పైపులైన్ల లీకేజీలు.. కలుషిత నీటి సరఫరా, ఇళ్ల మధ్య చెత్తకుప్పలు.. చెట్లపొదలు.. దోమల వ్యాప్తితో అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముంది. ఈ నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం మరోసారి ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలకు శ్రీకారం చుడుతోంది.



జిల్లాలోని 334పంచాయతీల్లో పరిసరాల పరిశుభ్రత, అంటువ్యాధులపై అవగాహన, మురికికాల్వలు, చెత్తాచెదారం శుభ్రతతో పాటు తాగునీటి వ్యవస్థను మెరుగుపచడానికి ప్రత్యేక కార్యచరణతో గ్రామీణ పాలనావ్యవస్థను అప్రమత్తం చేస్తున్నారు. ఇందుకోసం ఈ నెల 18నుంచి 24వరకు జిల్లాలోని 16 మండలాలు.. 334పంచాయతీల్లో నిర్ణీత కార్యక్రమాల ప్రకారం ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎస్.వెంకట్రావ్ తెలిపారు.

పారిశుధ్య వారోత్సవాల కార్యచరణ..

పారిశుధ్య వారోత్సవాల ద్వారా ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి అంటువ్యాధులను వ్యాప్తి చెందకుండా చేయడమే ప్రధాన లక్ష్యం. గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, శానిటేషన్ కమిటీ, ఆరోగ్య కార్యకర్త, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు యువజన, మహిళా సంఘాలను ఇందులో భాగస్వామ్యం చేయడం ద్వారా పూర్తి స్థాయి అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమంలో మంచినీటి ట్యాంకుల శుభ్రం, పైపులైన్ల లీకేజీలు అరికట్టడం, నల్లా గుంతల పూడ్చివేత, నల్లాల వద్ద, బోర్ల వద్ద నీటి నిల్వ ఉండకుండా ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణం చేపడుతారు. అదేవిధంగా మురికికాల్వలు శుభ్రం చేసి బ్లీచింగ్, క్లోరినేషన్, ఫినాయిల్ పిచికారి, ఆయిల్‌బాల్స్ వంటివి వేసి దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలు తీసుకోనున్నారు. అదేవిధంగా ఊరిలోని చెత్తకుప్పలను డంపింగ్ యార్డ్‌కు తరలింపు, చెట్టపొదలను నరికివేయడం వంటి చర్యలు చేపట్టనున్నారు. ర్యాలీలు, సభలు, సమావేశాల ద్వారా అంటువ్యాధులను సోకకుండా అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమ నిర్వహణకు 14వ ఆర్థిక సంఘం నిధులతో పాటు జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం కింద మంజూరైన గ్రామానికి రూ.10వేలను వ్యయం చేయనున్నారు.

ఏరోజు.. ఏ కార్యక్రమం..

జిల్లాలో ఈ నెల 18నుంచి 24వ తేదీ వరకు చేపడుతున్న ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో రోజువారీ కార్యక్రమాలను గ్రామ పంచాయతీలకు సూచించారు. వాటి ప్రకారం

ఆగస్టు18న : ఇంటింటి పారిశుధ్య నిర్వహణపై ర్యాలీ, కలుషిత నీరు, ఆహారంతో అనర్థాలు, వ్యాప్తిచెందే డయేరియా, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాపై అవగాహన

ఆగస్టు19న : గ్రామంలోని వీధుల శుభ్రం, నిల్వ ఉన్న నీటి తొలగింపు, చెత్తాచెదారం డంపింగ్ యార్డ్‌కు తరలింపు, ఊరు, పొలిమేర వరకు చెట్టపొదల తొలగింపు

ఆగస్టు20 : మురికికాల్వ పూడికతీత, ఫినాయిల్‌స్ప్రే, ఆయిల్‌బాల్స్ వేయుట

ఆగస్టు21 : గ్రామంలో పేరుకుపోయిన చెత్తకుప్పల తొలగింపు, పెంటకుప్పలను డంపింగ్‌యార్డ్‌కు తరలింపు,

ఆగస్టు22 : నల్లాలకు ఆన్‌ఆఫ్ స్విచ్‌ల బిగింపు, లీకేజీలు గుర్తించి సరిచేయడం, నల్లా గుంతలను పూడ్చివేయడం

ఆగస్టు23 : రక్షిత మంచినీటి పథకాల నీటి ట్యాంకులు శుభ్రం చేయడం, పరిసరాలను శుభ్రం చేయడం, గ్రామంలో నూరు శాతం వీధి దీపాల నిర్వహణ

ఆగస్టు24 : ఆరుబయట మలవిసర్జన ద్వారా అనర్థాలను వివరించి, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన, స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు




చైర్‌పర్సన్‌ను సత్కరిస్తున్న గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు

గణేశ్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి : చైర్‌పర్సన్

భువనగిరి టౌన్ : పట్టణంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య కోరారు. శుక్రవారం ఆమెను కలిసిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులతో మాట్లాడారు. ఉత్సవాల నిర్వహణకు మునిసిపాలిటీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందన్నారు. ఉత్సవాలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉత్సవాల నిర్వహణకు మునిసిపల్ పక్షాన సహాయ సహకారాలు అందించాలని కోరుతూ ఉత్సవ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహాచారి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు కొల్లూరు సతీష్, రత్నపురం శ్రీశైలం, పట్నం కపిల్, కుంచం రాజు, చిట్టిప్రోలు శ్రీధర్, సంతోష్, రఘునాథ్, బాలరాజు, భిక్షపతి పాల్గొన్నారు.

16న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య శిక్షణ తరగతులు

ఆలేరు : అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఈ నెల 16నుంచి 18 వరకు ఆలేరు పంచాయతీ మధిర సాయిగూడెంలో నిర్వహిస్తున్నట్లు సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఇక్కిరి కుమార్ తెలిపారు. పట్టణంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో శుక్రవారం శిక్షణ తరగతుల కరపత్రాన్ని విడుదల చేశారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ ప్రియాంక

మోటకొండూర్ : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను ట్రైనీ ఐఏఎస్ ప్రియాంక శిక్షణలో భాగంగా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల భవనంలోని తరగతి గదులను డార్మెటరీ, వంట గదులను పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదులు విశాలంగా ఉన్నా మౌలిక వసతులు సరిగ్గా లేవని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విద్యార్థుల హాజరుశాతం, మెనూ రికార్డులను పరిశీలించి, భోధన తీరు, భోజనాల సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యాభోధన బాగుందని వసతులు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్య పరిష్కారానికి భవన యజమానితో మాట్లాడి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలను సందర్శించిన వారిలో బీసీడబ్ల్యూవో కుమారి, ఆర్ఐ యాదగిరి, వీఆర్వో అహ్మద్, ఉపాధ్యాయులు వెంకన్న, టీఈపీ అనిత ఉన్నారు.


పాఠశాల రిజిస్టర్లను పరిశీలిస్తున్న ట్రైనీ ఐఏఎస్ ప్రియాంక

శ్రమదానంతో ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తాం : జిట్టా


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిట్టా

బీబీనగర్ : గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించని రాష్ట్ర ప్రభుత్వానికి శ్రమదానంతో బుద్ధి చెప్పి కనువిప్పు కలిగిస్తామని యువ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. బీబీనగర్‌లోని సాయి వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కేటాయించకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ శనివారం నియోజకవర్గంలోని 62గ్రామాల్లో శ్రమదానం చేపడుతున్నామని తెలిపారు. యువ తెలంగాణ ఉద్యమాలతో ప్రభుత్వం శామీర్‌పేట మండలంలోని రెండు గ్రామాల అభివృద్ధికి రూ.27 కోట్లు ప్రకటించిందని, అయితే మిగితా గ్రామాల సంగతేంటని ప్రశ్నించారు. పంచాయతీలకు నిధులు లేక నిర్వీర్యమవుతున్నాయని దీంతో ప్రజావసరాలు తీరక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు చింతల లక్ష్మీనారాయణ, కడెం సాయిలు, పాశం శంకర్‌రెడ్డి, సోమారం శంకర్, సామల ప్రవీణ్‌రెడ్డి, మద్దూరి జంగయ్య, మంచాల కుమార్, సుధాకర్‌రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.


ఔట్‌సోర్సింగ్ పోస్టుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : జిల్లాలోని పీహెచ్‌సీల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిన మెడికల్ ఆఫీసర్, స్టాఫ్‌నర్స్, ఫార్మాసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల నియామకం చేయనున్నట్లు కలెక్టర్ అనితా రామచంద్రన్ తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు ఈనెల 21వ తేదీలోపు జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ పోస్టుకు ఎంబీబీఎస్ పూర్తిచేసిన వారు, స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్, ఫార్మాసిస్టు పోస్టుకు ఫార్మసీ డిప్లమో, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుకు ఇంటర్, లేదా డీఎల్ఎంటీ అభ్యర్థులు అర్హులని తెలిపారు. పోస్టులకు 18నుంచి 44ఏళ్ల వయస్సు గల వారు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలి పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎ స్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులకు వయస్సు సడలింపులు ఉంటాయన్నారు. నియామకాల్లో స్థానికతకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి నుంచి పొందవచ్చునని సూచించారు.

రాష్ట్రంలో బీఎస్పీని బలోపేతం చేయాలి

మోటకొండూర్ : రాష్ట్రంలో బీఎస్పీ బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో బహుజన రాజ్యాన్ని సాధించడానికి అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పార్టీ మండల ఇన్‌చార్జి సురిపంగ శ్రీకాంత్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వేముల యాదగిరి, వెంకటేష్, యాదయ్య, బొట్ల సురేష్, గందమల్ల నర్సింహ పాల్గొన్నారు.

జీఎస్టీని మోసేదెలా...







(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

నూతన వస్తుసేవా పన్నుతో ఇరిగేషన్ ప్రాజెక్టులపై భారీగా భారం పడనుంది. కేంద్రప్రభుత్వం విధించిన జీఎస్టీని మొదట తెలంగాణ ప్రభుత్వం స్వాగతించినా తాజాగా నీటి పారుదల రంగంపై పడుతున్న పన్నుతో అతలాకుతలమవుతోంది. జిల్లా విషయానికి వస్తే శ్రీశైలం సొరంగమార్గం, నక్కలగండి, డిండి ఎత్తిపోతల పథకంపై భారీగానే భారం పడనుంది. దాదాపు రూ.1000 కోట్లు ఈ ప్రాజెక్టులపై పన్నురూపంలో పడనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటికే ఆపసోపాలు ఎదుర్కొంటున్న ప్రాజెక్టులు ఏ విధంగా ముందుకు పోతాయనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒక్కొక్క రంగంపై రోజురోజుకూ పడుతున్న భారంతో ప్రస్తుతం ప్రభుత్వం సైతం పునరాలోచనలో పడింది. ఒకే దేశం ఒకే పన్ను విధానం వల్ల పరిస్థితులన్నీ తారు మారయ్యాయి. జీఎస్టీపై వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో అసలు పన్నును ఏ విధంగా రాబట్టాలనే దానిపై వాణిజ్యపన్నుల శాఖ అధికారులు సైతం తీవ్ర కసరత్తులు చేయాల్సి ఉంటుంది. జూలై 1 నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే అంతకుముందు నుంచే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వాణిజ్యపన్నులశాఖ అధికారులు ముమ్మరంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. అయితే ఏ వస్తువు కొనుగోలు చేస్తే ఎంత భారం పడుతుంది, ఎంత బిల్లులు చెల్లించాలని, అందులో పన్నులు ఎంతపోతాయి అనే దానిపై ఏమాత్రం స్పష్టత లేకుండా పోయింది. ఉన్నత వర్గాలు ఉపయోగించే వస్తువులు, మాల్స్‌లో కొనుగోలు చేసే వస్తువులపై మాత్రమే కొంత వరకు జీఎస్టీ ముద్రలు ఉన్నాయి. ఇక మిగతా సరుకులపై ఎక్కడ కూడా వివరాలు ఉండకపోవడంతో అసలు ఎప్పటి నుంచి జీఎస్టీ అమల్లోకి వస్తుందనేది కూడా తెలియకుండా పోతోంది.

ఎస్‌ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం...

తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం ప్రాజెక్టుల పరిస్థితులపై అంచనా వేస్తోంది. కేంద్రప్రభుత్వం జీఎస్టీని అమల్లోకి తీసుకురావడంతో ప్రాజెక్టుల నిర్మాణానికి ఆటంకాలు ఎదురవుతాయన్న ఆందోళన వ్యక్తం చేస్తోంది. మూడు నియోజకవర్గాల్లో మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు వందలాది గ్రామాలకు మంచినీరందించేందుకు ప్రారంభించిన శ్రీశైలం సొరంగమార్గంపై కూడా ప్రభావం పడనుంది. ఇప్పటికే ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులు ఆలస్యమవుతూ వస్తున్నాయి. 2005లో ప్రారంభమైన ప్రాజెక్టు నత్తనడకన సాగుతోంది. అసలు ఎప్పటికీ ఈ ప్రాజెక్టు పూర్తవుతుందోనన్న సందేహం కలుగుతోంది. ఈ నెల 24కు పుష్కర కాలం పూర్తయిందని చెప్పవచ్చు. 12 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పూర్తి కావాలంటే మరో మూడేళ్లు పట్టే అవకాశాలు ఉన్నాయి. 2005లో ప్రారంభమైన టన్నెల్ పనులు 2010 నాటికే పూర్తికావాల్సి ఉంది. రూ.2100 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు 27 శాతం లెస్‌తో సంబంధిత కాంట్రాక్టర్లు పనులు చేపట్టారు. అయితే ప్రతియేటా అంచనాలు పెరుగుతుండటంతో సొరంగమార్గంపై నీలినీడలు అలుముకున్నాయి. సొరంగమార్గం మొత్తం 44 కిలోమీటర్లు తీయాల్సి ఉండగా ఇప్పటి వరకూ 30 కిలోమీటర్లు మాత్రమే పూర్తయింది. మరో 14 కిలోమీటర్లు తవ్వాలంటే మూడేళ్ల సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా డిసెంబర్ నాటికే మిషన్ భగీరథ పనులను పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఆ ప్రాజెక్టుపై కూడా జీఎస్టీ భారం కూడా పడనుంది. అదేవిధంగా గృహ నిర్మాణం, విద్యుత్, రహదారుల నిర్మాణం వంటి ప్రాజెక్టులపై కూడా ప్రభావం చూపిస్తుంటడంతో ఈ నిర్మాణాలన్నీ ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. దాదాపు 12 శాతం జీఎస్టీ విధిస్తే అంచనాలన్నీ తారుమారు కానున్నాయి. మళ్లీ బడ్జెట్‌లో అంచనాలు మార్చి నిధుల కేటాయింపు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే మిషన్‌భగీరథ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆలోచనలో ఉన్న ప్రభుత్వం జీఎస్టీతో కంగుతిన్న పరిస్థితి ఉంది. ఎస్‌ఎల్‌బీసీని ఎన్నికల నాటికి పూర్తిచేసి సాగు-తాగునీరు ఇవ్వకపోతే ఇబ్బందులు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ఈ ప్రాజెక్టు ఆపసోపాలు ఎదుర్కొంటోంది. తాజాగా కేంద్రం నిర్ణయంతో సమస్యలు మరింత పెరుగుతాయని సమాచారం. మొదట 18 శాతం ప్రాజెక్టులపై జీఎస్టీ విధించడంతో తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంపై కేంద్రాన్ని సంప్రదించడంతో 12శాతానికి తగ్గింది. అయినా భారం మాత్రం అధికంగా ఉన్నందున ప్రభుత్వంలో ఆందోళన కనిపిస్తోంది. ఇక నక్కలగండి, డిండి ఎత్తిపోతల పథకంపై కూడా భారం పడుతుండటంతో ఇబ్బందికర పరిణామాలు తలెత్తనున్నారు. సుమారు రూ.6500 కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్టును చేపట్టిన విషయం తెలిసిందే.

పన్నులు సకాలంలో వచ్చేనా...

కేంద్రప్రభుత్వం జీఎస్టీ అమలులో తప్పటడుగు వేసిందన్న వాదన వినిపిస్తోంది. ఏ ఒక్క వర్గానికి కూడా సమాచారం ఇవ్వకపోవడం, అధికారులకు కూడా తెలియజేయకపోవడంతో ఈ సమస్యలన్నీ వస్తున్నాయి. ఒకే దేశం ఒకే పన్ను విధానం అమలు చేయడమంటే మొదట క్షేత్రస్థాయిలో అమలుకు సాధ్యసాధ్యాలపై పరిశీలన చేయాల్సి ఉంటుంది. జీఎస్టీలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు యథావిధిగా వ్యాపారాలు చేసుకుంటూ వెళ్తున్నా వారు కొనుగోలు చేస్తున్న ఉత్పత్తులను, విక్రయాలను ఏ విధంగా అంచనా వేసుకోవాలో తెలియడం లేదు. సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ విధానం తర్వాత ఏ విధమైన భారం ఉంటుందనే కూడా తెలియని పరిస్థితి ఉంది. తాము విక్రయించిన వస్తువులకు సంబంధించి పన్నులను కట్టడంలో వ్యాపారులకు మరింత అవగాహన కల్పించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. అయితే కేంద్రప్రభుత్వం మార్గదర్శకాల్లో ఉన్న లొసుగుల వల్ల ఈ సమస్యలన్నీ వస్తున్నాయి. ఎంతవరకు పన్నులు వసూళ్లు అవుతాయనేది ఇంకా స్పష్టత రావాలంటే మరికొంత గడువు పట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ నెల 20వ తేదీ తర్వాత కొంత మేరకు స్పష్టత వస్తుందని భావిస్తున్నా ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో జీఎస్టీ విషయంపై సంప్రదింపులు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఏమైనా అంచనాలు మారుతాయా అనే దాని గురించి మరోసారి ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఉంది. జూలై 1 నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చినా ఇంతవరకు కేంద్రప్రభుత్వానికి పన్నుల రూపంలో నయా పైసా రాలేదు. దీంతో కేంద్రప్రభుత్వం సైతం మరొకసారి మార్గదర్శకాలను మార్చే అవకాశాలుంటాయా అనే ఆలోచన సైతం రేకేత్తుతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వ్యాట్ ఉన్నప్పుడు రూ.375 కోట్లు వార్షిక ఆదాయం వచ్చేది. జీఎస్టీ వల్ల 40శాతం ఆదాయం కోల్పోతే సర్కారుకు సంవత్సరానికి రూ.225 కోట్లు వచ్చే అవకాశాలు ఉంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని కాస్త అటు ఇటుగా జీఎస్టీ విధానంలో మార్పులు చేస్తే కేంద్రానికి పన్నుల రాబడి పెరగడమే కాకుండా ప్రాజెక్టులపై కూడా భారం తగ్గిపోనుంది.

శ్రీశైలం సొరంగమార్గం పనులపై మరింత భారం

మరో 14.కి.మీ టన్నెల్ తవ్వకానికి మూడేళ్ల సమయం

నక్కలగండి, డిండి ఎత్తిపోతల పథకంపైనా ప్రభావం

జీఎస్టీతో పెరుగుతున్న ఇబ్బందులు

కేంద్ర మార్గదర్శకాల్లో పెనులోపాలు

అధికారుల మల్లగుల్లాలు, వ్యాపారుల్లో గందరగోళం

విద్యావిధానంలో దేశంలోనే నెంబర్ వన్

విద్యా సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ నాగేందర్ గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న నాగేందర్‌గౌడ్


నల్లగొండ టౌన్: టీఆర్ఎస్ ప్రభుత్వం అనతికాలంలోనే విద్యా విధానంలో మార్పులు చేసి దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచిందని తెలంగాణ విద్య సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ జి.నాగేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన అతితక్కువ కాలంలోనే విద్యావిధానంలో సమూల మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. విద్య అభివృద్ధికి సీఎం కేసీఆర్, డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.1600 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. పాఠశాలల ఏర్పాటే కాకుండా నాణ్యమైన విద్యను అందించి విద్యావిధానాన్ని పెంపొందించినట్లు తెలిపారు. గత పాలకులు విద్యను వ్యాపారదృక్పథంగా మార్చాయని, తెలంగాణ ప్రభుత్వం మాత్రం విద్య ప్రాథమిక హక్కు అన్న విధానంతో ముందుకు సాగుతోందన్నారు. కుల మత తరతమ భేదం లేకుండా విద్యాభివృద్ధికి పాటు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.100 కోట్లతో పాఠశాల నిర్మాణాల పనులు జరుగుతున్నాయని, ఇంకా కొన్ని ప్రతిపాదనలు ఉన్నాయని, వాటన్నింటికీ కూడా నిధులు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో విద్యాభివృద్ధికి రాజకీయాలకతీతంగా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. మరింత ఇదే ఇదే విధంగా ముందుకు వెళ్లాలని ఆకాక్షించారు. నిధులు, నియామకాల కొరత ఉంటే వెంటనే మంజూరు చేస్తామని అన్నారు. అంతకు ముందు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికారులతో చైర్మన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్య, సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనశాఖ ఎండి విజయ్‌కుమార్, సీఈ మల్లేష్, ఎస్ఈ నందకుమార్, ఈఈ శైలేందర్ రాజు, డీఈ శైలజ, డ్రాఫ్ట్‌మెన్ అక్రంబాబా, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహానివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.


● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.40 (అడుగులు)
(115.9428 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్‌ఎల్‌బీసీ : 375 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 468 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 468 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 778.10 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 633 అడుగులు
ఇన్‌ఫ్లో : 500 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 2.10 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్


● శాలిగౌరారం ప్రాజెక్టు



పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం 20.2 అడుగులు


పై కప్పు పెచ్చులూడిన నల్లగొండ జిల్లాకేంద్ర గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు.. పుస్తకాల పఠనం ద్వారా విజ్ఞాన సముపార్జన సాధ్యం.. ప్రజలను చైతన్యపరిచి సాంఘిక దురాచారాలను దూరం చేయడంలోను.. నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా.. బ్రిటీష్ పాలకులను తరిమికొట్టడంలో గ్రంథాలయ ఉద్యమాలు ముఖ్యభూమిక పోషించాయి. ఊరూరా గ్రంథాయాలను అభివృద్ధి చేయడానికి నాటి తరం నాయకులు ఎంతో కృషి చేశారు.


భువనగిరి జిల్లా గ్రంథాలయంలో పుస్తకాలు

విజ్ఞాన భాండాగారానికి.. సమస్యల చెదలు

- శిథిల భవనాలు.. అరకొర వసతులు
- ఉమ్మడి జిల్లాలో 62 గ్రంథాలయాలు
- 34 లక్షల పుస్తకాలు.. 10వేల మంది పాఠకులు
- 93 పోస్టులకు 17 ఖాళీ
- నేడు జాతీయ గ్రంథాలయ దినోత్సవం

(యాదాద్రి-ఆంధ్రజ్యోతి, చిలుకూరు, మిర్యాలగూడటౌన్, నల్లగొండ కల్చరల్)

దశాబ్దాలకాలంగా ఉద్యోగ నియామకాలు లేవు... ఉద్యమాలతో సాధించుకున్న రాష్ట్రంలో ఇంటికో ఉద్యోగమిస్తామని అధికారం చేపట్టిన ప్రభుత్వం నామమాత్రంగా ఉద్యోగ నియామకాలకు ప్రకటనలు జారీ చేస్తోంది. అసలే ప్రభుత్వ ఉద్యోగం... విపరీతమైన పోటీ... ఎలాగైనా ఉద్యోగం సాధించాలన్న సంకల్పం. పేదరికం వెక్కిరిస్తున్నా లక్ష్యాన్ని సాధించేందుకు పేద అభ్యర్థులంతా గ్రంథాలయాలను ఆశ్రయిస్తున్నారు. తీరా చదువుదామంటే పోటీ పరీక్షల పుస్తకాల కొరత.. దీంతో పాలుపోని స్థితిలో అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఎంతోకాలంగా నియామకాలు లేకపోవడంతో నిరుద్యోగుల్లో కొందరు ఇప్పటికే వివాహం చేసుకున్నారు. ఈనేపథ్యంలో ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధంకావడం క్లిష్టతరంగా మారింది. ఓవైపు కుటుంబ భారం, పిల్లల సంరక్షణ తదితర వ్యక్తిగత సమస్యలకు తోడు పుస్తకాల కొరత కొందరు మహిళా అభ్యర్థులను మరింత వేధిస్తోంది. ఉదయంనుంచి సాయంత్రంవరకు గ్రంథాలయంలోనే ఉంటూ అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను గంటల తరబడి చదువుతూ తమ నైపుణ్యాన్ని పెంచుకుంటున్నారు అభ్యర్థులు. ఇటీవల వెలువడిన ప్రిలిమ్స్ ఫలితాల్లో గ్రంథాలయంలో శిక్షణ పొందిన సుమారు నలభై మంది వరకు అభ్యర్థులు మెయిన్స్‌కు ఎంపికయ్యారు. గతంలో గ్రంథాలయంలో చదువుకున్న అభ్యర్థుల్లో పదిహేను మంది ఎస్‌ఐ ఉద్యోగాలకు ఎంపికవ్వగా మరో పదిహేను మంది ఇప్పటికే గ్రూప్2 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు సిద్ధపడుతున్న టీచింగ్, నాన్‌టీచింగ్ అభ్యర్థులకు అవసరమైన మెథడాలజీ, కంటెంట్, సబ్జెక్టు, అకాడమి తదితర పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో లేవు.

ఉమ్మడి జిల్లాలో 17ఖాళీలు

ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలోని 62 గ్రంథాలయాల్లో ప్రస్తుతం 93పోస్టులు మంజూరీ ఉండగా.. 17పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మూడు జిల్లాల పరిధిలో కేవలం వివిధస్థాయిల గ్రంథపాలకులు, సహాయకులు కలిపి 76మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో 34 రెగ్యులర్ పోస్టులు కాగా, 27మంది పార్ట్‌టైమ్ ఉద్యోగులుగా, 15మంది అవుట్‌సోర్సింగ్‌పై పనిచేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 15 గ్రంథాలయాలుండగా.. వాటిలో జిల్లా కేంద్రంలోని భువనగిరి గ్రేడ్-1 లైబ్రేరియన్‌తో ఎనిమిది గ్రంథాలయాలకు లైబ్రేరియన్లు లేరు. పనిచేస్తున్న ఏడుగురిలో ఆలేరు, కొలనుపాకలో అవుట్‌సోర్సింగ్‌పై పనిచేస్తున్నారు.

విభజనతోనే సరి..

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలు, మండలాలు పునర్విభజన చేయడంతో గ్రంథాలయ సంస్థ కూడా విభజన చేపట్టింది. ఉమ్మడి నల్లగొండజిల్లా గ్రంథాలయ సంస్థలను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న విభజించారు. జిల్లాలో ప్రస్తుతంగల గ్రేడ్-1, గ్రేడ్-2 గ్రంథాలయాలతో పాటు మండల కేంద్రాల్లో, మేజర్ పంచాయతీల్లోగల గ్రేడ్-3 శాఖా గ్రంథాలయాలు ఏ జిల్లా పరిధిలోనివి ఆజిల్లాకే కేటాయింపులు జరిపారు. కానీ పాలనా వ్యవహారాలను నిర్వహించడానికి జిల్లా గ్రంథాలయ సంస్థకు కార్యదర్శి, అవసరమైన సిబ్బందిని మాత్రం ఇప్పటివరకు కేటాయించలేదు. కొత్తగా ఏర్పాటైన యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయసంస్థను జిల్లాకేంద్రంలోగల గ్రేడ్-1 గ్రంథాలయ భవనంలో, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థను అక్కడి గ్రేడ్-1 గ్రంథాలయ భవనంలో ప్రారంభించారు. నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా బానోతు బాలమ్మ యాదాద్రి భువనగిరి జిల్లాకు ఇన్‌చార్జీగా బాధ్యతలు నిర్వహించనున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఏర్పాటు చేసినందున జిల్లాలోని గ్రంథాలయ పాలనా వ్యవహారాల పర్యవేక్షణకు ఏడు పోస్టులు మంజూరు చేయాల్సిఉంది. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేయాలి. అయితే ప్రస్తుతం జిల్లా గ్రంథాలయ విభజనతో కార్యాలయం తప్ప.. సిబ్బందిని కేటాయించలేదని గ్రంథాలయసంస్థల వర్గాల ద్వారా తెలుస్తోంది. అదేవిధంగా జిల్లా గ్రంథాలయ సంస్థలకు కొత్తగా చైర్మన్లను ప్రభుత్వం నియమించింది. యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదలచేసింది. అయితే గ్రంథాలయాల సంస్థలకు చైర్మన్ల నియామకంతో గ్రంథాలయ నిర్వహణ మెరుగుపడుతుందని ఆశిస్తున్నప్పటికీ.. రాష్ట్రవ్యాప్తంగా నియమించిన చైర్మన్ల నియామకాలకు ఆర్థికశాఖనుంచి ఇంకా ఆమోదం లభించకపోవడంతో వారు ఇంకా బాధ్యతలు స్వీకరించలేకపోతున్నారు.

గ్రంథాలయాల పునర్ వైభవానికి కృషి



సీమాంధ్ర పాలకుల హయాంలో గ్రంథాలయాలు ఎంతో నిర్లక్ష్యానికి గురయ్యాయి. అనేకచోట్ల గ్రంథాలయాలు శిథిలావస్థకు చేరుకోవటమే కాకుండా నిధులులేక మూతపడే దశకు చేరాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ఎంతో చొరవ తీసుకుని గ్రంథాలయాల పునర్ వైభవానికి కృషి చేయటం జరుగుతుంది. అందులో భాగంగా ఇప్పటికే గ్రంథాలయాలకు సరిపడా గ్రాంటును సైతం విడుదల చేసింది. త్వరలోనే జిల్లాలోని గ్రంథాలయాలన్నింటికీ మరమ్మతులు చేయిం చటమేగాక పక్కా భవనాల నిర్మాణానికి కూడా కృషి చేస్తాం. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతన నిర్మాణాలకు అవసరమైన నిధులు ఇచ్చేందుకు కలెక్టర్ ఇటీవల హామీ ఇచ్చారు.

- రేఖల భద్రాద్రి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, నల్లగొండ

ఆదర్శ గ్రంథాలయం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో ఆచార్య పోరెళ్ల విఠాలచార్య ఆదర్శ గ్రంథాలయాన్ని సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నారు. గ్రామంలోని 3 గదుల భవనంలో సుమారు 20వేల పుస్తకాలతో సొంత ఖర్చులు, దాతలు, స్నేహితుల విరాళాలతో గ్రంథాలయాన్ని నడిపిస్తూ పలువురికి ఆదర్శంగా ఉంటున్నారు.

చిరిగిన చొక్కా అయినా తొడుక్కో.. కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో అన్నది సూక్తి. అటువంటి సూక్తులెన్నో పుస్తకాల ప్రస్థానాన్ని వివరిస్తున్నాయి.

ఈ గ్రంథాలయానికి.. 75 వసంతాలు


75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిలుకూరు బాపూజీ గ్రంథాలయం

శిథిల భవనాలు.. సదుపాయాల లేమి..

జిల్లాలోని 62 గ్రంథాయాల్లో నాలుగు మాత్రమే అద్దె భవనాలు.. మిగతా 58సొంత భవనాలు, అద్దెలేకుండా దాతలు సమకూర్చిన భవనాలే ఉన్నాయి. అయితే జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాలోని శాఖ గ్రంథాయాల భవనాలు దాదాపు మూడు, నాలుగు దశాబ్దాలక్రితం నిర్మించిన భవనాలు కావడంతో అవన్నీ ప్రస్తుతం శిథిలస్థితికి చేరుకున్నాయి. ముఖ్యంగా సరైన నిర్వహణ మరమ్మతులులేక భువనగిరి జిల్లాకేంద్రంలోని గ్రంథాలయంతోపాటు అనేక గ్రంథాయాలు అధ్వానంగా మారాయి. కొన్ని గ్రంథాలయాల్లో పైకప్పు కురుస్తుండటంతో పుస్తకాలు కూడా తడిచి పాడవుతున్నట్లు పాఠకులు చెబుతున్నారు. చాలా గ్రంథాలయాల్లో కూర్చోకవడానికి కుర్చీలు, బల్లలతోపాటు పుస్తకాలు భద్రపరచడానికి సరైన ర్యాక్‌లు లేవని పేర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రతియేటా స్థానిక సంస్థలనుంచి లైబ్రరి సెస్ వసూలు చేస్తున్నప్పటికీ.. వాటిని జిల్లా గ్రంథాలయాల సంస్థలకు సక్రమంగా కేటాయించకపోవడంతో గ్రంథాలయాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని అంటున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంచుకొని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి అవసరమైన అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ గ్రంథాయాల్లో అందుబాటులో ఉంటున్నాయి.

బానోతు బాలమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ

ప్రభుత్వానికి నివేదించాం



ఉద్యోగ నియామకాల పోటీ పరీక్షలకు సిద్ధపడేందుకు నిత్యం పదుల సంఖ్యలో అభ్యర్థులు గ్రంథాలయానికి చేరుకుంటున్నారు. వీరికి అవసరమైన కొన్ని పుస్తకాలు మాత్రమే గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయి. ప్రధానంగా మెథడాలజీ, కంటెంట్ పుస్తకాలతోపాటు నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులోలేవు.

-చంద్రకళ, గ్రంథాలయాధికారి, మిర్యాలగూడ

ఉమ్మడి జిల్లాలో 62 గ్రంథాయాలు

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి మూడు జిల్లాల్లో 62 గ్రంథాలయాలున్నాయి. వీటిలో దాదాపు 34లక్షల గ్రంథాలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయి. ఈ గ్రంథాలయాలకు దాదాపు 10వేలమంది పాఠక సభ్యులుగా ఉండగా.. నిత్యం లక్షమందికిపైగా పాఠకులు ఈ గ్రంథాలయాలను సందర్శిస్తుంటారు. మూడు జిల్లాల పరిధిలో గ్రేడ్-1స్థాయి గ్రంథాలయాలు మూడు, గ్రేడ్-2 గ్రంథాయాలు మూడు, గ్రేడ్-3 శాఖా గ్రంథాయాలు 56 పనిచేస్తున్నాయి. పాత జిల్లాలో దాదాపు ప్రతి మండల కేంద్రంలో ఒక శాఖా గ్రంథాలయం ఉండగా మరో మూడు అదనంగా ఉన్నాయి. అయితే జిల్లాల పునర్విభజన తర్వాత కొత్తగా ఏర్పాటు చేసిన మండలకేంద్రాల్లో మాత్రం కొత్తగా గ్రంథాలయాలు ప్రతిపాదించలేదు. ఉమ్మడి జిల్లాలో గ్రేడ్-1 గ్రంథాయాలు ప్రస్తుతం జిల్లాకేంద్రాలు నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి కేంద్రంగా నిర్వహణలో ఉండగా, గ్రేడ్-2 గ్రంథాయాలు మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ పట్టణాల్లో కొనసాగుతున్నాయి. జిల్లాలోని 62 గ్రంథాయాలకు 58 సొంత భవనాలుండగా నాలుగు మాత్రమే ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో మొత్తం గ్రంథాయాలల్లో దాదాపు 34లక్షల అమూల్యమైన గ్రంథాలు వివిధ అంశాలకు సంబంధించిన భాండాగారం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. గ్రంథాలయాల నిర్వహణకు 2015-16 సంవత్సరంలో రూ.9కోట్ల బడ్జెట్ గ్రాంట్, సెస్ రూపంలో విడుదల చేయగా, ఈ మొత్తం వ్యయం చేశారు. అదేవిధంగా 2016-17 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల కాలానికి ప్రభుత్వ గ్రాంటు, గ్రంథాలయ సెస్ రూ.76లక్షల 99వేల 145ను ప్రభుత్వం విడుదల చేసింది.


భువనగిరి గ్రంథాలయంలో పాఠకులు

అక్రమ నిర్మాణాలు నిలిపి వేయాలి

చౌటుప్పల్‌రూరల్: ఎస్.లింగోటం పరిధిలోని శ్రీని పరిశ్రమ అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతూ ఎస్. లింగోటం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఆర్డీవో సూరజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే పరిశ్రమల కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. తాజాగా శ్రీని పరిశ్రమ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేయడం మరింత సమస్యగా మారుతుందని వివరించారు. కార్యక్రమంలో నాయకులు మాతంగి రాజు, పిట్టల సదానందం, ఉప్పు కృష్ణ, చేవెళ్ల కృష్ణ, గోద గోవర్దన్, మెలరాం కృష్ణ, పిట్టల యుగంధర్, తూర్పింటి అశోక్, తూర్పింటి శ్రీకాంత్, కడెం వేణు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి : టీఎస్‌యూటీఎఫ్

చౌటుప్పల్ : కాంట్రీబ్యూటరీ పెన్షన్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మిర్యాల దామోదర్ డిమాండ్ చేశారు. తెలంగాణరాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డీవో సూరజ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 తరువాత ఉద్యోగంలో చేరిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పింఛన్ రద్దు చేయడం సరైన విధానం కాదన్నారు. జీవితం అంతా ఉద్యోగరీత్యా ధారపోసి వృద్ధాప్య సమయంలో ప్రభుత్వం పింఛన్ అందించకపోతే జీవనం గడిపేది ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1వ తేది నుంచి నియమితులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, మోహన్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, సహజీవన్‌రెడ్డి, శ్రీనివాస్, రవీందర్, వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.


ఆర్డీవో సూరజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై నిర్లక్ష్యం

నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పీహెచ్‌సీ భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పీహెచ్‌సీ భవనం శిథిలావస్థకు చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ వృత్తిలో ఉన్న భువనగిరి ఎంపీకి శిథిలావస్థలో ఉన్న పీహెచ్‌సీ భవనం కనబడడం లేదా అని ప్రశ్నించారు. భువనగిరి ఎమ్మెల్యే ఉపాధిహామీ నిధుల నుంచి నాసిరకమైన సీసీరోడ్లు వేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాననడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి గుండు దానయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ కుంభం వెంకటపాపిరెడ్డి, కంకల కిష్టయ్య, దేశబోయిన సూర్యనారాయణ, బోళ్ల శ్రీను, బత్తిని లింగయ్య, బత్తిని నాగేష్, నేలపట్ల సత్తయ్య, తిరుపతి, కాసుల వెంకన్న, కొండూరి సాయి, మారగోని నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అయిలయ్య

రాక్షస పాలనసాగిస్తున్న టీఆర్ఎస్

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అయిలయ్య

చౌటుప్పల్: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జక్కలి అయిలయ్య విమర్శించారు. మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల మహేందర్ రెడ్డి, గుమ్మడి గోవర్దన్‌రెడ్డిలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామంలో ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకు అమాయక దళితులపై పోలీస్ దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. దళితులపై దాడి చేసిన సిరిసిల్ల ఎస్పీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నేరెళ్లలో జరుగుతున్న ఆగడాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. డ్రగ్‌మాఫియా, భూదందాను కేసీఆర్ ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందని ఆయన విమర్శించారు. సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు నల్ల అంజయ్య, చిలువేరు నర్సింహ, ఎరుకల మల్లేష్, పోలోజు శ్రీధర్‌బాబు, మార్గం శివ, పిసాటి అశోక్‌రెడ్డి, నారగోని అంజయ్య, గ్యార కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

వలిగొండ: తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నిజమైన దేశభక్తుడయితే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య గౌడ్, మండల అధ్యక్షుడు రాచకొండ కృష్ణ, నరేష్ నాయక్, నరేందర్‌రెడ్డి, శీలోజు శ్రీరాములు, మంద నర్సింహ, తానీష, బోళ్ల సుదర్శన్, మాటూరి శివ, మీసాల ఈశ్వరయ్య, కొప్పుల యాదిరెడ్డి, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, సంస్థాన్‌నారాయణపురం మండలాల వినియోగదారులు ఈనెల 10నుంచి11వరకు బుకింగ్ చేసుకున్నా వారికి శనివారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

సినిమాలు

చౌటుప్పల్
అంజిరెడ్డి - జయ జానకి నాయక
శ్రీనివాస - ఫిదా
భూదాన్‌పోచంపల్లి
సాయిరాం : నక్షత్రం

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని కళాశాలల బంద్

చౌటుప్పల్ టౌన్: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో మాదిగ స్టూడెంట్ సమాఖ్య ఆధ్వర్యంలో కళాశాలల బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వర్గీకరణపై పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండ కేంద్రప్రభుత్వం నాన్చివేత ధోరణి అవలంబిస్తుందని విమర్శించారు. తక్షణమే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఊదరి శ్రీనివాస్, చెంచల శ్రీనివాస్, ఊదరి మహేష్, బోసి బాబు, నాగేశ్వర్ రావు, రవి, సురేష్, రాజ్ కుమార్, మధుసూదన్, మల్లేష్ , ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

● ఓపెన్ యూనివర్సిటీలో సెమిస్టర్ విధానం

రామన్నపేట: విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాన్ని అందిపుచ్చుకునేలా విద్యార్థులకు ఉపయోగంగా ఉండేలా అంబేద్కర్ విశ్వవిద్యాలయం 2017-18 విద్యాసంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తుందని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఓపెన్ యూనివర్సిటీ అధ్యాయన కేంద్రం కో-ఆర్డినేటర్ సిహెచ్ భిక్షమయ్య తెలిపారు. శుక్రవారం అకాడమీ కౌన్సిలర్లకు ఏర్పాటు చేసిన సీబీసీఎస్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.

● స్త్రైపింగ్‌మిషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ టౌన్: మండలకేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్త్రైపింగ్‌మిషన్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ చీరిక సంజీవరెడ్డి కోరారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్త్రైపింగ్ మిషన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్‌చైర్మన్ ఎ.బిక్షమయ్య, డైరెక్టర్లు సుర్కంటి రాంరెడ్డి, గూడూరు కళమ్మ, కాయితీ యాదయ్య, వెల్మ శ్రీధర్‌రెడ్డి, పొట్ట శ్రీనివాస్, బి.రుక్కమ్మ, పిశాటి బాల్‌రెడ్డి, కరంటోతు రూప, ఊదరి రాములు, సీఈవో వైరమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

● పని చేసే వారు చిరస్థాయిగా నిలుస్తారు

చౌటుప్పల్ రూరల్: ప్రజల కోసం పని చేసిన వారు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని సీపీఎం మండల కమిటీ సభ్యుడు రాగీరు కిష్టయ్య, గ్రామశాఖ కార్యదర్శి గంజి జంగయ్యలు అన్నారు. మండలంలోని జైకేసారం గ్రామంలో ఈనెల 15న నిర్వహించనున్న అమరవీరులు తిరందాసు గోపి, పాలమాకుల అంజయ్యల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభ పోస్టర్లు, కరపత్రాలను శుక్రవారం వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పొట్ట శ్రీనివాస్, రాగీరి యాదయ్య,పల్లె మధుకృష్ణ, పల్లె శివకుమార్, మాద గోనికృష్ణ, పల్లె శ్రీను, బోదాసు సుధాకర్ పాల్గొన్నారు.

● వైద్యుల పర్యవేక్షణలోనే ఎమ్ఆర్ టీకా

వలిగొండ: వైద్యుల పర్యవేక్షణలోనే మెజిల్స్(తట్టు), రూబెల్ల టీకాలను పిల్లలకు వేయనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సుమన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంఆర్ టీకాలపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ రమా శ్రీదేవి, ఆరోగ్య అవగాహన అధికారి బడుగు శ్రీరాములు సిబ్బంది పాల్గొన్నారు.

● వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సెయింట్ మేరిస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కేవీకే రావు అన్నారు. పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని సెయింట్‌మేరిస్ ఇంజనీరింగ్ కళాశాల, సన్‌రైజ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్, సెక్రటరీ పి.హర్ష, ప్రెసిడెంట్ భారతీదేవి, డైరెక్టర్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ జెవిరెడ్డి, డాక్టర్లు గణేష్, ఆర్గనేజర్ సూర్యప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

● 'మన ఊరు'ను విజయవంతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి: మన ఊరు - మన బాధ్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీలకు అతీతంగా యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని యువ తెలంగాణ మండల ఇన్‌చార్జీ బండారు ప్రకాష్‌రెడ్డి కోరారు. మండలంలోని దోతిగూడెం గ్రామంలో శనివారం జరిగే మన ఊరు-మన బాధ్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతిఒక్కరు స్వచ్ఛందంగా శ్రమదానం చేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ముద్దం సత్యం, యలగందుల సత్యం, సందీప్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్, లింగస్వామి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

● ఇసుక లారీ యజమానుల నిరసన

చౌటుప్పల్: రాజన్న సిరిసిల్ల జిల్లాలో దహనం చేసిన ఇసుక లారీ యజమానులకు నష్టపరిహారం ఇవ్వాలని, జయశంకర్ భూపాలపల్లిలో గొర్రెల కాపరి, డ్రైవర్‌కు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని లక్కారంలో ఇసుక లారీ యజమానులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ ఇసుక రవాణా చేస్తున్న వారిని విపక్ష నాయకులు మాఫియా అనడం అన్యాయమన్నారు. ఇసుక రవాణాపై తప్పుడు ప్రచారం చేసి రాజకీయపబ్బం గడపాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో లారీ యజమానులు నర్సింహ, లింగస్వామి, శేఖర్, కృష్ణయ్య, మల్లయ్య, సురేష్, ఇమ్రాన్, అంజయ్య, లింగన్న పాల్గొన్నారు.

పరిశుభ్రమైన భారత్ కోసం పరితపించిన మహాత్మాగాంధీ కలలను నిజం చేసే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛభారత్‌ను అమల్లోకి తెచ్చారు. ఇందుకు తనవంతుగా సీఎం కేసీఆర్ స్వచ్ఛ తెలంగాణపేరుతో జత కలిశారు. పరిసరాల పరిశుభ్రతకు తీవ్ర అటంకంగా మారిన ఆరుబయట మల, మూత్ర విసర్జనను పూర్తిస్థాయిలో అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సంకల్పించాయి. ఇందులో భాగంగా సచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ పేరిట వ్యక్తిగత మరుగుదొడ్డి లేని ప్రతి కుటుంబానికి రూ. 12 వేల వ్యయంతో ఉచితంగా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించాలని నిర్ణయించారు. అలాగే మొదటి దశలో మునిసిపాలిటీలను 70వ స్వాతంత్ర దినోత్సవం నాటికి బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణా(ఓడీఎఫ్)లుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ మేరకు జిల్లాలోని ఏకైక మునిసిపాలిటీగా ఉన్న జిల్లా కేంద్రం భువనగిరి రికార్డుల ప్రకారం లక్ష్యాన్ని ఏడాదిముందుగానే సాధించినప్పటికీ క్షేత్ర స్థాయిలో ఇంకా ఆరుబయట సమస్య వెంటాడుతూనే ఉంది.

(రామగిరి/సూర్యాపేట/కోదాడ/హుజూర్‌నగర్/భువనగిరిటౌన్/మిర్యాలగూడటౌన్

ఇంకా ఆరుబయటే..



- బహిర్భూమికి ఇంకా బహిరంగ ప్రదేశాల్లోకే..!
- పొంతన లేని అధికారుల మాటలు
- రికార్డులకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేదు
- కాగితాలకే పరిమితమైన షీ-టాయిలెట్స్
- అధ్వాన్నంగా పబ్లిక్ మరుగుదొడ్లు
- ఇప్పటికీ మరుగుదొడ్ల కోసం దరఖాస్తులు
- 15 తరువాత మరోవిడత మరుగుదొడ్ల నిర్మాణం

లక్ష్యానికి చేరువలో..

103.3చ.అ. వైశాల్యం కలిగిన నల్లగొండ మునిసిపాలిటీలో 40వార్డులుగా విభజింపబడ్డాయి. ఇందులో లక్షా 65వేలకు పైగా జనాభా ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఈ జనాభాకు గాను 33వేల పైచిలుకు గృహ నిర్మాణాలున్నాయి. వీటిలోనే 7వార్డులు విలీన ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ ఏడు వార్డుల్లో సుమారు ఎనిమిది వేలకు పైగా గృహ నిర్మాణాలున్నట్లు ఇటీవల నిర్వహించిన ఓ సర్వే పేర్కొంటుంది. అయితే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రాంతంతోపాటు విలీన గ్రామాలతో కలుపుకుని 6 వేలకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు దరఖాస్తులు మునిసిపల్ కార్యాలయానికి అందాయి. వీటన్నింటినీ మునిసిపల్ అధికారులు విచారణ చేపట్టి 4,581 మంది దరఖాస్తుదారులు అర్హులుగా పేర్కొన్నారు. వీరిలో 4,081మంది వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేసుకోగా, 250 మంది ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. మిగిలిన 250 మందివి జియో ట్యాగింగ్ కావాల్సి ఉందని, మొత్తంగా 95 శాతానికి పైగా పూర్తి చేశామని మునిసిపల్ అధికారులు పేర్కొంటున్నారు.

పొంతన లేని అధికారుల మాటలు

నల్లగొండ మునిసిపాలిటీలో 4,581 దరఖాస్తులకు 4,081 వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేయించామని, మిగిలిన 500 మరుగుదొడ్లలో 250జియో ట్యాగింగ్ కావాల్సి ఉందని ఇక 250 మాత్రమే ప్రారంభ దశలో ఉన్నాయని, ఇవి కూడా పూర్తయితే పట్టణంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు ఉన్నట్లు అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. వాస్తవ పరిస్థి తిని చూస్తే ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఉదాహరణకు పట్టణంలోని లెప్రసీ కాలనీ, రిక్షా పుల్లర్స్ కాలనీల్లో సు మారు 100ఇళ్లకు పైగా ఉంటాయి. వీరిలో మహా అంటే 10 మందికి మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయి. దీంతోపాటు అర్బన్ కాలనీలో కూడా ఇదే పరిస్థితి. ఈ కాలనీల పరిస్థితి రికార్డులెక్కనే లేదు. అంటే దీన్నిబట్టి చూస్తే అధికారుల మాటలకు ఏ మాత్రం పొంతన లేనివిధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

ఓడీఎఫ్ డిక్లరేషన్‌కోసం తహతహ..

ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ(ఓడీఎఫ్) - బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధ పట్టణాలుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీలను ఈ నెల 15వ తేదీన మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించనున్న నేపథ్యంలో నల్లగొండ మునిసిపాలిటీ కూడా ఓడీఎఫ్ డిక్లరేషన్ అయ్యేందుకు మునిసిపల్ అధికారులు శతవిధాలా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. 2015లో మొదలైన ఓడీఎఫ్ పథకం గత ఏడాదిన్నర వరకు స్తబ్దతగానే ఉండేది. మునిసిపాలిటీలన్నిటినీ ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దితేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు వస్తాయని, లేకుంటే వచ్చిన నిధులు కూడా వెనక్కు మళ్లే అవకాశాలు ఉన్నాయని ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి కేటీఆర్ స్పష్టంగా చెప్పటంతో అప్పటినుంచి సంబంధిత అధికారులు ఉరుకులు పరుగులు పెట్టటం ప్రారంభించారు. గత నెల రోజుల వరకు స్తబ్దతగా ఉన్న అధికారులు ఈనెల రోజుల్లోనే దరఖాస్తుదారులందరూ మరుగుదొడ్లు నిర్మించుకునేలా టీములుగా ఏర్పడి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.



జేసీ హయాంలో ఉరుకులు, పరుగులు

ఆరు నెలల క్రితం మునిసిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి నెల రోజుల్లోనే మరుగుదొడ్లు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. ఆ మేరకు వ్యక్తిగత మరుగు దొడ్లు ప్రారంభించుకునేందుకు మొట్టమొదలే నగదు అందజేస్తామని, ఇప్పుడు కూడా నిర్మించుకోకుంటే నల్లాలు, రేషన్ సైతం తొలగించబడునని హెచ్చరికలు జారీచేశారు. అయినప్పటికీ కొంత మంది నిర్మించుకోలేని పరిస్థితిలో ఉండడంతో కాంట్రాక్టర్లతో నిర్మింపజేశారు. నెల రోజుల్లో 50శాతానికి పైగా పూర్తయ్యాయి. ఆ తర్వాత జేసీ అదనపు బాధ్యతలు విరమించుకోవడంతో మళ్లీ ఆ పథకం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నట్లుగా ఉంది. తిరిగి నెల రోజుల క్రితం ప్రారంభమైన కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు కీలకపాత్ర పోషించిన కారణంగానే 90శాతానికి పైగా లక్ష్యాన్ని చేరుకున్నట్లు తెలుస్తుంది.

బహిరంగ ప్రదేశాల్లోనే..

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మితమైనప్పటికీ బహిర్భూమి కోసం ఇంకా కొంతమంది బహిరంగ ప్రదేశాల్లోకి వెళ్తు న్నారు. ఇందుకు కారణాలు అనేకం ఉన్నాయి. వ్యక్తిగత మరుగుదొడ్లు 80శాతానికి పైగా పూర్తయినప్పటికీ బిల్లులు రాకపోవడంతో సదరు వ్యక్తులు మరుగుదొడ్డి, సెప్టిక్ ట్యాంక్ కు లింకేజీ ఇవ్వకపోవడం ఒక కారణమైతే పట్టణ ప్రాంతం లోని పెద్దబండ, గొల్లగూడ, ఏఆర్ నగర్, ఇందిరానగర్, పానగల్ అర్బన్‌కాలనీ, లెప్రసీకాలనీ, రిక్షా పుల్లర్స్‌కాలనీ వంటి ప్రాంతాల ప్రజలతోపాటు విలీన గ్రామాలకు చెందిన ప్రజలు కూడా ఇప్పటికీ బహిరంగ ప్రదేశాల్లోనే బహిర్భూ మికి వెళ్తున్నారంటే అతిశయోక్తి కాదు. బహిరంగ ప్రదే శాల్లో బహిర్భూమికి వెళ్తే వచ్చే అనారోగ్యాలపై మునిసిపల్, వైద్య, ఆరోగ్య అధికారులు అవగాహన కల్పించడంతోపాటు ఖాళీ ప్లాట్లలో ఏపుగా పెరిగిన చెట్లను తొలగిస్తే తప్ప వీరు మారే పరిస్థితి కనిపించడం లేదు. విలీన ప్రాంతాల్లో కొంత మంది ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి ఉన్నప్పటికీ అలవాటు ప్రకారం బహిరంగ ప్రదేశాల్లోకే వెళ్తున్నారు.





కాగితాలకే పరిమితమైన షీ-టాయిలెట్స్..

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో షీ-టాయిలెట్లు నిర్మించేందుకు మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఏడాదిన్నర క్రితం చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నిర్మాణం అక్టోబర్ 2-2016వరకు పూర్తి చేయాలని ఆదేశాలు కూడా జారీ చేశారు. అయినప్పటికీ మునిసిపల్ అధికారులు మాత్రం సంవత్సరం గడుస్తున్నప్ప టికీ షీటాయిలెట్లు ఏర్పాటు చేయటంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా పట్టణానికి పలు పనులపై వచ్చే గ్రామీణ మహిళలు మలమూత్ర విసర్జనల కోసం ఇబ్బందులు పడుతున్నారు.

అధ్వాన్న పరిస్థితుల్లో పబ్లిక్ టాయిలెట్లు

ఇకపోతే పట్టణంలో ఉన్న 9పబ్లిక్ టాయిలెట్ల పరిస్థితి కూడా అధ్వాన్నంగా తయారైంది. ఎన్‌జీ కళాశాల సమీపంలో 1, క్లాక్ టవర్ సమీపంలో 1, డీఎంహెచ్‌వో ఆఫీస్ వద్ద 1, బస్టాండ్ సమీ పంలో మూడు, సుభాష్ విగ్రహం వద్ద 1, హాస్పిటల్ వద్ద 1, నెహ్రూ గంజ్‌లో 1చొప్పున పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. అయితే ఇందులో నెహ్రూ గంజ్‌లో ఉన్న ఎబ్లిక్ టాయిలెట్ పరిస్థితి మరీ దారుణంగా ఉంది. టాయిలెట్‌లో కంపు వాసన వస్తుండటంతో ప్రజలు మల మూత్ర విసర్జనకు వెళ్లలేని పరిస్థితి ఉంది.

మరుగుదొడ్ల నిర్మాణంలో లబ్ధిదారుల ఇక్కట్లు

స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.8వేలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.4వేలు, మొత్తంగా రూ.12వేలు అందుతాయని అధికారులు చెప్పడంతో లబ్ధిదారులు మరుగుదొడ్ల నిర్మాణానికి పునాదులు ప్రారంభించారు. అయితే ఇందులో కొంతమంది నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఉంది. దీనికి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని చెప్పవచ్చు. ఉదాహరణకు అర్బన్ కాలనీలో కొంతమంది పునాదులు పూర్తి చేసుకున్నప్పటికీ తిరిగి పూడ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది ఒక మచ్చుకు మాత్రమే.

పేటలో 8మరుగుదొడ్ల నిర్మాణం

సూర్యాపేట పట్టణానికి చుట్టుపక్కల గ్రామాలనుంచి వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. వీరి కోసం పట్టణంలో ఎనిమిది మరుగుదొడ్లను నిర్మించారు. రెండు మరుగుదొడ్లు(బ్లూ కలర్ టాయి లెట్స్) మునిసిపాలిటీ నిర్మించగా, మరో ఆరు మరుగుదొడ్లను పేఅండ్‌యూస్ కింద నిర్మించారు. నల్లాలబావి, కొత్తబస్టాండ్, ఖమ్మం క్రాస్‌రోడ్డు, పాతబస్టాండ్‌లో 2, కూరగాయల మార్కెట్లో 1 పే అండ్ యూస్ మరుగుదొడ్లను నిర్మించారు. కొత్తబస్టాండ్ వద్ద కేవలం మహిళలకోసం మరుగుదొడ్లను నిర్మించారు. పట్టణంలో రూ.9లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్స్ మూడు నిర్మించారు. ఇవిగాక గతంలో నిర్మించినవి మూడు ఉన్నాయి.

పేఅండ్‌యూస్ మరుగుదొడ్లు

పట్టణంలో డబ్బులు చెల్లించి వెళ్లే మరుగుదొడ్లు పరిశుభ్రంగానే ఉన్నాయి. ఈ ఆరు మరుగుదొడ్లు ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మించిన రెండు బ్లూ టాయిలెట్లకు నీటివసతి సరిగా లేదు. నిర్వహణ లేక చుట్టుపక్కల వారికి దుర్గంధం వెదజల్లుతుంది. మునిసిపాలిటీ వారు బ్లూ టాయిలెట్లను కూడా శుభ్రంగా ఉంచితే పరిశుభ్రమైన నగరంగా పేరుపొందుతుంది. సూర్యాపేట పట్టణం ఓడీఎఫ్‌గా ఎంపికవడంతో పాటు అన్ని రకాలుగా పరిశుభ్రంగా ఉందని కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డును కూడా ప్రకటించింది.

సూర్యాపేటలో..



నల్లగొండలో..



కోదాడలో..



స్వచ్ఛత దిశగా కోదాడ

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా బహిరంగ మలవిసర్జన రహితపట్టణాలను తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టాయి. ఈ క్రమంలో ప్రతి మునిసిపాలిటీలో ఆరుబయట మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్లు నిర్మించేందుకు కృషిచేస్తున్నాయి. అందులో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సాహించేందుకు రూ.12వేలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులకు అందజేస్తున్నాయి. కాగా మునిసిపల్ అధికారులు ఆరుబయట మలవిసర్జన జరగకుండా చూసేందుకు అవసరమైన లబ్ధిదారులను గుర్తించి నిర్మాణాలను వేగవంతం చేసి ఆగస్టు 15నాటికి పూర్తి చేయాలని ఆదేశాలను జారీ చేయగా, ఈ క్రమంలో మునిసిపల్ ఉన్నతాధికారులు స్వచ్ఛ దూతలను వార్డులో నియమించి మరుగుదొడ్డి లేని కుటుంబాలను గుర్తించి.. వారినుంచి దరఖాస్తులను స్వీకరించారు. కాగా, కోదాడ పట్టణంలో 2171 మరుగుదొడ్డి లేని కుటుంబాలను గుర్తించి, వారికి రూ.2కోట్ల 60లక్షల 52వేల నిధులను మంజూరు చేసి, నిర్మాణాలను పూర్తి చేసినట్లు మునిసిపల్ అధికారులు పేర్కొన్నారు.

చివరి స్థానంలో హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నగరపంచాయతీ స్వచ్ఛభారత్‌లో స్థానం పొందినప్పటికీ స్వచ్ఛతలో మాత్రం ఆఖరి స్థానంలోనే ఉందని పరిశీలకులు పేర్కొంటున్నారు. 2016లో ఓపెన్ డెఫికేషన్(ఓడీఎఫ్)లో హుజూర్‌నగర్‌ను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. పట్టణంలోని 20వార్డుల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సుమారు 2800దరఖాస్తులు రాగా, అందులో 1258 మరుగుదొడ్లను నిర్మించారు. సుమారు రూ.2కోట్ల 46లక్షల 96వేలు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఒక్కో మరుగుదొడ్డికి రూ.12వేల చొప్పున అందజేసినట్లు తెలిపారు. పట్టణంలో 9,742 కుటుంబాలు, 35,850మంది జనాభా 26, 468మంది ఓటర్లు ఉన్నారు.

బహిరంగ మల, మూత్రవిసర్జన రహిత (ఓడీఎఫ్) పట్టణంగా సూర్యాపేట మొదటి దశలో ఉంది. రాష్ట్రంలో సూర్యాపేట, సిద్దిపేట, అచ్చంపేటలను ఓడీఎఫ్ పట్టణాలుగా మొట్టమొదట గుర్తించారు. అనంతరం రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల్లో బహిరంగ మల, మూత్రవిసర్జన రహిత పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సంకల్పించింది. సూర్యాపేట జనాభా లక్షా15వేలకు పైగా చేరుకుంది. నివాస గృహాలు 20వేల వరకు ఉన్నాయి. సూర్యాపేట మునిసిపల్ పాలకవర్గం 34వార్డు లను పరిశీలించి.. ఏ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి లేదో తెలుసుకున్నారు. సంబంధిత ఇంటి యజమానితో మాట్లాడి దరఖాస్తులను కూడా నింపి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రోత్సహించారు. సూర్యాపేట పట్టణంలో కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛభారత్ మిషన్ కింద రూ.4వేలు ప్రతి మరుగుదొడ్డి నిర్మాణానికి ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.8వేలు అందిస్తోంది. సూర్యాపేటలో 2015-16 సంవత్సరానికి 1700మరుగుదొడ్లను నూతనంగా నిర్మించారు. 2016జూన్ 2న ఓడీఎఫ్ పట్టణంగా సూర్యాపేటను ప్రకటించారు. బలహీనవర్గాల కాలనీలో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు కనీస పెట్టుబడి పెట్టలేని వారు ఎంతోమంది ఉన్నారు. దీంతో మహిళా సమభావన సంఘాల ఆధ్వర్యంలో పెట్టుబడి పెట్టించి మరుగుదొడ్లు నిర్మించారు.





918 మరుగుదొడ్ల నిర్మాణం

స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణలో భాగంగా భువనగిరి మునిసిపాలిటీలో 918 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించారు. ఇందుకు ఒక్క మరు గుదొడ్డి నిర్మాణంకోసం కేంద్రం రూ.4 వేలు, ప్రభుత్వం రూ.8వేల చొప్పున స్థూలంగా రూ.కోటి 10 లక్షలు వ్యయం చేసాయి. 1084 దరఖాస్తులు రాగా మెప్మా సిబ్బంది నిర్వహించిన సర్వే ఆధారంగా 918 దరఖాస్తులను ఆమోదిస్తు మరుగుదొడ్లు నిర్మించారు. అలాగే మూడు సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని ప్రతిపాధించినప్పటికీ స్థలం కొరతతో ఒక్క మరుగుదొడ్డికే పరిమితమయ్యారు. రైల్వేస్టేషన్, బస్టాండ్, ఆస్పత్రులలో లక్ష్యం మేరకు మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించారు.

పెట్రోల్ బంక్‌లలో ఇంకా పూర్తిస్థాయిలో పనులు కాలేదు. ఈ నేపథ్యంలో లక్ష్యానికి ఏడాది ముందుగానే జూన్ 16, 2016న భువనగిరి మునిసిపాలిటీ ఓడీఎఫ్ పట్టణంగా అర్హత సాధించింది. అయితే పట్టణంలో మెజారిటీ ప్రాంతాల్లో మాత్రం బహి రంగ మలవిసర్జన పూర్తిగా సమసిపోయింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతలో గణనీయమైన మార్పు వచ్చింది. మహిళలు కూడా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మా ణంతో తమ ఆత్మగౌరవం, సామాజిక హోదా పెరిగిందని సంతోషపడుతున్నారు. అయితే బహిరంగ మూత్రవిసర్జన మాత్రం కొనసాగుతూనే ఉంది.

సమస్య పరిష్కారమైంది.



ఓడీఎఫ్ పట్టణంగా భువనగిరి మునిసిపాలిటీ అర్హత సాదించడంతో పట్టణంలో పరిసరాల పరిశుభ్రత సమస్య పరిష్కారమైంది. దీంతో అంటువ్యాధులు కూడా అదుపులోకి వచ్చాయి. నిరంతరం పర్యవేక్షిస్తు వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవశ్యకత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం.

- సుర్వి లావణ్య, మునిసిపల్ చైర్‌పర్సన్, భువనగిరి

మరిన్ని మరుగుదొడ్లు నిర్మిస్తాం



పట్టణంలోని ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిస్తాం. ఇప్పటికే రికార్డు సమయంలో ఓడిఎఫ్ పట్టణంగా అర్హత సాధించాం. అయినప్పటికీ మిగిలిఉన్న, నూతనంగా నిర్మించిన ఇండ్లలో కూడా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిస్తాం, బస్తీలలో అవసరం మేరకు సామూహిక మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

- జి.వేణుగోపాల్‌రెడ్డి, మునిసిపల్ కమిషనర్, భువనగిరి

లక్ష్యాన్ని పూర్తిచేస్తాం



మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేస్తాం. పట్టణ పరిధిలో 3202 మంది లబ్ధిదారులు మరుగుదొడ్లకు దరఖాస్తులు చేసుకోగా 1977 ఇప్పటికే పూర్తిచేశాం. మిగతావి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మరుగుదొడ్లు లేనివారు దరఖాస్తు చేసుకోవాలి. మరుగును నేరుగా డ్రైనేజీల్లో కలిపేవారికి నోటిసులు జారీ చేశాం.

- సత్యబాబు, మునిసిపల్ కమిషనర్, మిర్యాలగూడ

దరఖాస్తులను పరిశీలిస్తాం

నగరపంచాయతీ పరిధిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. మరుగుదొడ్లను నిర్మించాం. గతంలో ఎంపిక చేసిన 27మంది లబ్ధిదారులకు త్వరలోనే నిధులు ఖాతాలో వేస్తాం.

- గోపయ్య, కమిషనర్, హుజూర్‌నగర్

● బాధ్యతగా తీసుకుంటున్న అధికారులు

ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించేందుకు గానూ కేంద్రం రూ.8వేలు, రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగువేల రూపాలయను నిర్మాణంకోసం కేటాయిస్తోంది. తక్కువ స్థలంలో లెట్రిన్‌ను కట్టించుకునేందుకు మునిసిపల్ అధికారులు ప్రత్యేక నమూనాను రూపొందించారు.

● శివారు ప్రాంతాల్లో అధికం

పట్టణంలో విలీనమైన వివారు ప్రాంతాల్లో మరుగుదొడ్లలేని నివాసాలు అధికంగా ఉన్నాయి. అంతేగాక పట్టణంలోని గాంధీనగర్, ఇస్లాంపుర, సీతారాంపురం, బంగారుగడ్డ, ముత్తిరెడ్డికుంట, సుందర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఇండ్లలో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ ఆ మరుగును వీధుల్లోని డ్రైనేజీలలో కలుపుతుండటం గమనార్హం.

● లక్ష్యం సాధించిన మునిసిపాలిటీకి సర్టిఫికేట్

మరుగుదొడ్ల నిర్మాణంలో లక్ష్యం సాధించిన మునిసిపాలిటీకి ప్రత్యేక నిధులను సమకూర్చనున్నట్లు ఐటీ, మునిసిపల్ శాఖామంత్రి కేటీఆర్ ఇటీవల ప్రకటించారు. అంతేగాక మరుగుదొడ్ల లక్ష్మాన్ని చేరుకున్న మునిసిపాలిటీకి కేంద్ర ప్రభుత్వం సర్టిఫికేట్ ఇవ్వనుంది.

● పట్టణంలో ఇలా..

పట్టణంలోని మరుగుదొడ్లు లేని ఇండ్లలో మరుగుదొడ్డిని నిర్మించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగాచేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బహిరంగ మల విసర్జనను నిషేధించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతూ



అవగాహన కల్పిస్తున్నారు. బహిరంగ మల, మూ త్ర విసర్జన వల్ల వ్యాప్తిచెందే కలరా, డిఫ్తీరియా, మలేరియా వ్యాధులపై వైద్య, ఆరోగ్య శాఖ సహకారంతో కార్యాచరణ రూపొందించారు.

1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64
11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J
17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W
18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S
19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

వయసు: 55 ఏళ్లు మించరాదు

అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7

చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001

వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.

రిజిస్ట్రేషన్ లింక్:
http://www.time4education.com/local/articlecms/page.php?id=1030

వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

మానవ శరీరం


1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్‌సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్:
http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification



ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !

WORLD elephant DAY August 12th

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారతదేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్


1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

రంగులు దిద్దండి




ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపుమ ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC CINEMAS కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00


సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20
BIG Cinemas బిగ్‌సినీమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30
BIG Cinemas బిగ్‌సినీమాస్ - శామీర్‌పేట్ 10.30PM
Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,8.00
Cinépolis సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00

Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM
TIVOLI టివోలి ఎ/సి -11.00,4.50,7.50
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40
మీరాజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15
INOX జివికె - బంజారాహిల్స్ 2.00,7.30
INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30

ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25
ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 1.45,7.40
ASIAN SHIVA GANGA ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
Cinetown ఎ/సి - మియాపూర్ 2.45,9.30
ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నర్తకి మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి

లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్

శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మీ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ

శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

వివాహిత ఆత్మహత్య

భువనగిరి క్రైం : అనుమానస్పదంగా ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. యాదగిరిగుట్ట మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన రాధికకు పదేళ్ల క్రితం మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన ఊదరి రాజుతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అన్యోన్యంగా దాంపత్య జీవితం సాగుతోంది. కాగా శుక్రవారం ఇంటి నుంచి బయలుదేరిన ఊదరి రాధిక(30) గ్రామ శివారులో గల వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు గ్రామస్థుల సహకారంతో మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమె మృతికి గల కారణాలు తెలియరాలేదు. ఏరియా ఆసుపత్రి వద్ద మృతురాలి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈమేరకు భువనగిరి రూరల్ ఎస్ఐ పి.రాజశేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకందేలా చూడాలి

ఆత్మకూరు(ఎం) : ప్రభుత్వ పథకాలు అర్హులకందేలా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ కె.భాగ్యశ్రీ కోరారు. బతుకమ్మ చీరల పంపిణీ, కోళ్లు, పాడి పశువుల పెంపకంపై లబ్ధిదారుల ఎంపిక కోసం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వలిగొండ క్లస్టర్ ఏపీఎం కిరణ్ మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను మహిళా సంఘాలు సంరక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 30న ఆలేరులో నిరుద్యోగులకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో అంబబాయి, ఆర్ఐ సత్యనారాయణ, ఈవోపీఆర్డీ రాములు తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయి అధికారులను నియమించాలి

మోటకొండూర్ : నూతనంగా ఏర్పాటైన మండలంలో ఎంఈవో కార్యాలయంలో ఇన్‌చార్జులను గాక పూర్తి స్థాయిలో అధికారులను నియమించి విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలని పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు విశ్వరూపం ఇన్‌చార్జి ఎంఈవో బచ్చు లక్ష్మీనారాయణకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో రెగ్యులర్ ఉద్యోగులు అందుబాటులో లేక విద్యార్థులు, ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో జాప్యమవుతుందన్నారు. వెంటనే కార్యాలయంలో పూర్తి స్థాయి ఎంఈవో మిగతా సిబ్బందిని నియమించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో శ్రీధర్, శ్రీనివాసచార్యులు ఉన్నారు.

భువనేశ్వరి మాతకు గాజుల అలంకరణ

భువనగిరి టౌన్: శ్రావణమాస పూజలో భాగంగా భువనగిరిలోని శ్రీపచ్చలకట్ట సోమేశ్వరాలయ ప్రాంగణంలోగల భువనేశ్వరిమాత ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. అమ్మవారిని గాజులతో విశేష రీతిన అలంకరించారు. అష్టోత్తర శతనామ, అభిషేకపూజలు, కుంకుమార్చనలు, లక్ష్మీకుటీర యాగం జరిపారు. కార్యక్రమంలో దయానంద స్వామి, సినీ నటుడు శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ, గీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు జడల మల్లికార్జున్‌రావు, రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సంతోషిమాత, కన్యకాపరమేశ్వరి తదితర ఆలయాల్లో మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చనలు చేశారు. వరలక్ష్మీ వ్రతాలను ఆచరించారు.





ప్రవచిస్తున్న దయానందస్వామి, అమ్మవారిని గాజులతో అలంకరించిన దృశ్యం

యాదాద్రి లక్ష్మీనృసింహులకు ఘనంగా..

సువర్ణ పుష్పార్చనలు

- నేత్రపర్వంగా ఆండాల్ అమ్మవారి ఊంజల్ సేవ
- అభివృద్ధి పనులను పరిశీలించిన జేఎన్‌టీయూ బృందం
- నిత్య ఆదాయం రూ.6.36లక్షలు



ప్రత్యేక అలంకరణలో ఉత్సవమూర్తులు

యాదాద్రి టౌన్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామికి సువర్ణ పుష్పార్చనలు, ఆండాల్ అమ్మవారి ఊంజల్ సేవా పర్వాలు వైభవంగా జరిగాయి. వేకువజామునే ప్రధానాలయంలోని స్వయంభువులను ఆస్థానపరంగా ఆరాధించారు. బాలాలయ కవచమూర్తులకు నిత్య కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం ప్రతిష్ఠా అలంకారమూర్తులను 108బంగారు పుష్పాలతో అర్చనలు చేశారు. ఉత్సవమూర్తులను పాలతో అభిషేకించి తులసి దళాలతో అర్చించారు. ఆండాల్, లక్ష్మీ అమ్మవార్లను కుంకుమతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కల్యాణ మండపంలో సుదర్శనహోమంచేసి నిత్య కల్యాణోత్సవ పర్వాలకు తెరతీశారు. ఆగమ శాస్త్రరీతిన కొనసాగిన కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు అర్చకులు స్వామి అశీస్సులు అందజేశారు. బాలాలయంలో సువర్ణపుష్పార్చనలు, మండపంలో అష్టోత్తరాలు కొనసాగాయి. వ్రత మండపంలో సత్యనారాయణస్వామిని కొలుస్తూ వ్రతపూజలు కొనసాగాయి.

నేత్రపర్వంగా ఊంజల్ సేవ

స్వామి సన్నిధిలో కొలువుదీరిన ఆండాల్ అమ్మవారి ఊంజల్‌సేవా పర్వాలు శుక్రవారం నేత్రపర్వంగా సాగాయి. బాలాలయంలో సాయత్రంవేళ ఆండాల్ అమ్మవారిని పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాల ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించారు. బాలాలయ మండపంలో వేదమంత్రాలతో ఊరేగించిన అర్చకులు సేవకు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు మంగళ నీరాజనాలు పాడారు.

పాతగుట్ట ఆలయంలో..

అనుబంధ ఆలయంగా కొనసాగుతున్న పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం సందర్భంగా స్వామివారికి సువర్ణ పుష్పార్చనలు, ఆండాల్ అమ్మవారి ఊంజల్ సేవోత్సవాలు సంప్రదాయరీతిలో కొనసాగాయి.

అభివృద్ధి పనుల పరిశీలన

యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులను శుక్రవారం జేఎన్‌టీయూ ప్రొఫెసర్లు వెంకట్రావ్, కృష్ణ నివేదిత పరిశీలించారు. సాంకేతిక కమిటీ ఆదేశాలతో జేఎన్‌టీయూ ప్రొఫెసర్ల బృందం ఆలయ నిర్మాణ పనులను పరిశీలించింది. ప్రధానాలయం, ముఖమండపం, రక్షణగోడ, ప్రాకారాల ఆర్‌సీసీ పనులను పరిశీలించారు. పనుల పురోగతిని ఆర్‌అండ్‌బీ అధికారులు వివరించారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఆలయ రాజగోపుర పనులను పరిశీలించగా వైటీడీఏ స్థపతి సుందరరాజన్ రాజగోపుర నిర్మాణ తీరును వివరించారు. నిర్మాణ పనులపై అధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఆర్ అండ్‌బీ ఈఈ వసంత్‌నాయక్, వైటీడీఏ ఈఈ రాఘవేందర్‌రావు, ఆర్కిటెక్ లక్ష్మీనారాయణ, డీఈ వెంకటేశ్వర్‌రావు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, డిప్యూటీ స్తపతులు మోగ్గి ఉన్నారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామికి భక్తులనుంచి 6లక్షల 36 వేల 457 రూపాయల ఆదాయం సమకూరింది.



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు








స్వామివారి ఊరేగింపు సేవ నిర్వహిస్తున్న అర్చకులు, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు, ఆలయ పనులు పరిశీలిస్తున్న జేఎన్‌టీయూ బృందం

స్వాతంత్ర్య వేడుకలకు..

సన్నాహాలు

స్వాతంత్ర వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవడానికి పల్లె.. పట్టణం.. ఊరు.. వాడ సన్నద్ధమవుతోంది. స్వాతంత్ర్య దినోత్సవం.. ఆగస్టు 15 ముందు వరుస సెలవుల కారణంగా.. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మూడురోజుల ముందే వేడుకల ఏర్పాట్ల సందడి నెలకొంది. శుక్రవారం పట్టణంలోని విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య వేడుకలకు ఆటల పోటీలు నిర్వహించారు. జిల్లా అధికార యంత్రాంగం నిర్వహించే వేడుకల్లో పోలీస్ కవాతుకు రాచకొండ పోలీసులు రిహార్సల్స్ జరిపారు. మువ్వన్నెల జెండాలు, బ్యాడ్జీలు, తోరణాలవంటి అలంకరణల సామాగ్రి కొనుగోళ్లతో పట్టణంలోని దుకాణాల్లో సందడి కన్పించింది.

వాలీబాల్ ఆడుతున్న చిన్నారులు





భువనగిరిలోని ఓ కొనుగోలు కేంద్రంలో..

మువ్వన్నెల జెండాలు సిద్ధం






జెండా దిమ్మెను సిద్ధం చేస్తున్న దృశ్యం



కబడ్డీ.. కబడ్డీ..



కవాతు చేస్తున్న పోలీసులు



ఆటల పోటీ